నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 27, మే 2024 16 పేజీలు



# దీవించు యాదగిరీషా ...!

- భక్తులతో కిక్కిరిసిన యాదగిరిగుట్ట
- భక్తుల సేవల్లో తరించిన దేవస్థాన యంత్రాంగం
- పరిస్థితులను సమీక్షించి,అధికారులను అప్రమత్తం చేసిన ఈవో
- రూ.1,02,68,099లు సమకూరిన ఆదాయం
- భక్తులు సంతృప్తి చెందేలా సేవలు అందించాం
- ఈవో ఏ.భాస్కరరావు



16లో...





# పోలింగ్‌కు అంతా సిద్ధం

- ఎడమ చేతి మధ్య వేలికి ఇంకు
- నేడు స్పెషల్ క్యాజువల్ లీవ్
- నోట ఆప్షన్‌కు నో ఛాన్స్
- మెటీరియల్‌తో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- జంబో బ్యాలెట్ బాక్సులు సిద్ధం
- నేడు ఉదయం 8 గంటల నుంచి నాలుగు గంటల వరకు పోలింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట : నల్లగొండ ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నేడు నిర్వహణకు అధికారులు అంతా సిద్ధం చేశారు. జిల్లా కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ ఆదివారం సిబ్బందికి పంపిణీ చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా సిబ్బందికి మెటీరియల్ను అందజేసి పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో పంపారు. గటిత్త బందోబస్తు మధ్య సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. నేడు ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ అధికారులు, పిఓ, ఏపీవో, ఒపిఓలు పోలింగ్ నిర్వహణకై ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో సిబ్బంది పోలింగ్ మెటీరియల్ను తీసుకొని ఆయా మండలాల్లో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.



వివరాలు 2లో..



# దేవుడి భూములకే శరగోపం

- పరాధీనం పాలవుతున్న ఆలయాల భూములు
- వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- రియల్టార్‌ల గుప్పిట్లోకి వెళ్తున్న ప్రభుత్వ భూములు



భువనగిరి, ప్రభాతవార్త : ధూప, దీప, నైవేద్యం ఆలయ పరిరక్షణకు దాతలు వితరణ చేసిన భూములను పరిరక్షించడంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో ఆలయ భూములు దర్జాగా అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజుల సొమ్ము రాళ్ళ పాలు ... దేవుడి సొమ్ము దేశదిమ్మరుల పాలు అన్న చందంగా మారింది. దేవుడు సొమ్మే కదా అని తేరగా కొంతమంది దర్జాగా కబ్జాలకు పాల్పడుతుండడంతో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గల దేవాదాయ శాఖ పరిధిలో జనగామ, యాదాద్రి, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు కొనసాగుతున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఈ జిల్లాల పరిధిలో ఆలయాల పేరిట సుమారుగా 18,428 ఎకరాలు ఉన్నట్లు తెలుస్తుంది.

2వ పేజీలో...

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు బోగీలు

- నిలిచిపోయిన పలు రైళ్లు.. దాహార్తి, ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రయాణికులు
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మంచినీళ్లు, ఆహార పదార్థాలు అందజేత



మిర్యాలగూడ, ప్రభాతవార్త : మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన రైల్వే మార్గాన్ని మరమ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యాయి.. గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మధ్యపేజీలో...

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- కేంద్రాలకు తరలిన సిబ్బంది
- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు

16లో...

# దేవుడి భూములకే శఠగోపం








మొదటి పేజీ తరువాయి

జనగామ జిల్లాలో 2,380 ఎకరాలు, యాదాద్రి జిల్లాలో 2570, సూర్యాపేట జిల్లాలో 7461, నల్గొండ జిల్లాలో 6061 ఎకరాల దేవాదాయ శాఖ భూములు ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారుల రికార్డుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలో గల దేవాదాయ శాఖ పరిధిలో గల జనగామ జిల్లాలో 302, యాదాద్రి జిల్లాలో 317, సూర్యాపేట జిల్లాలో 432, నల్గొండ జిల్లాలో 844 ఆలయాలు ఉండగా ... వాటిలో దూప, ధీప నైవేద్యం చేయడానికి సుమారుగా 933 మంది అర్చకులు విధులు నిర్వహిస్తున్నారు. సుమారుగా 650 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పేరిట పాటిమట్ల, దాచారం, ఉప్పులంచె, మణిమద్దె, మానాయికుంట గ్రామంలో సుమారుగా 62 ఎకరాల భూములు ఉన్నట్లు తెలిసింది. మోత్కూర్ మండలంలోని గుజులాపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 7.17 ఎకరాల తరి, 30.08 ఎకరాల కుష్కి, ఇదే గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయం పేరిట 13 కుంటల తరి, 58.03 ఎకరాల కుష్కి భూములు ఉన్నాయి. ముషిపట్ల గ్రామంలో ఈ దేవాలయంకు సంబంధించిన భూములు భారీగా అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గట్టుసింగారం గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 30 కుంటల తరి, 14.30 ఎకరాల కుష్కితో పాటు శివమహాదేవర స్వామి ఆలయం పేరిట 14.02 ఎకరాల భూములు దేవాలయాల పేరు మీద కలవు. మోత్కూర్ మండలంలోని పొడిచేరు గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం పేరిట 6.35 ఎకరాల తరి, 13.07 ఎకరాల కుష్కి భూములు కలవు. బీబీనగర్ మండలంలో మహదేవపురం గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 98,99,113 సర్వే నెంబర్లో గల సుమారు 10 ఎకరాల భూమి ఒక భూస్వామి చేతిలో కబ్జాకు గురైందన్న ఆరోపణలు ఉన్నాయి. చౌటుప్పల్ మండలంలో చీపల్‌పహాడ్ గ్రామంలోని శ్రీరంగనాథస్వామి దేవాలయానికి 7 ఎకరాల 38 కుంటల భూమి, దేవులమ్మనాగారంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం పేరిట 20.14 ఎకరాల భూమి, దండు మల్కాపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం పేరిట ఉన్న 11 ఎకరాల భూమి దేవాలయం పేరు మీద కాకుండా అర్చకుని పేరు మీద పట్టాదారు పాస్‌పుస్తకం జారీ కావడంతో సదరు పాస్‌పుస్తకాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎండోమెంట్ అధికారులు ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించారు. లింగోలిగూడెంలో శివమహాదేవిస్వామి ఆలయానికి 11.18 ఎకరాలు, లింగోట గ్రామంలో గల ఓంకారేశ్వర స్వామి ఆలయం పేరిట 29.05 ఎకరాలు, తంగెడపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పేరిట 3.02 ఎకరాల భూములు కలవు. రాజాపేట మండలంలో 23 దేవాలయాలు ఉండగా 112 ఎకరాల భూములు ఉండగా ఇందులో పాముకుంటలో వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చెందిన 16 ఎకరాల భూమి కొంతమంది ఏకంగా కబ్జా చేయడమే కాకుండా సమాధులు నిర్మించినట్లు సమాచారం. అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామంలో 18 ఎకరాల 15 కుంటలు, వెల్దేవి గ్రామంలో 14.26 ఎకరాలు,



జానకిపురం గ్రామంలో 29.39 ఎకరాలు భూములు కలవు. ఇదిలా ఉండగా గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామంలో పురాతనమైన రాజన్నగుడి ఆనవాళ్ళు లేకుండా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ఆలయాలనే ధ్వంసం చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పురాతనమైన దేవాదాయ శాఖకు సంబంధించిన విగ్రహాలను కాపాడాల్సిన ఆ శాఖ అధికారులు నీటి వరకు వస్తాకొండూర్ గ్రామం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని ఆ గ్రామస్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. దీనికి తోడు గుండాల మండలంలోని మాసానపెల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం పేరిట, 7 ఎకరాల 16 కుంటలు, సుద్దాల గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పేరిట 43.29 ఎకరాలు, ఇదే గ్రామంలో శివాలయం పేరిట 4.22 ఎకరాలు, ఆంజనేయస్వామి ఆలయం పేరిట 5.01 కుంటల భూములు కలవు. బ్రాహ్మణపల్లి గ్రామంలో శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల పేరిట 28.31 ఎకరాల భూములు కలవు. సీతారాంపురం గ్రామంలో శివాలయం పేరిట 32 కుంటలు, అనంతారం గ్రామంలో శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 4 ఎకరాలు 27 కుంటల భూములు కలవు. ఇదిలా ఉండగా ... దేవాదాయ శాఖ భూములు రోజు రోజుకు రియల్టర్ల గుప్పిట్లోకి వెళ్తున్నాయన్న ఆరోపణలతో పాటు ఆలయాల భూములకు సమీపంలో గల కొంతమంది వ్యక్తులు దర్జాగా అన్యాక్రాంతం చేసుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 88,672 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా, అందులో రైతుల సౌలభ్యం 32,466 ఎకరాల భూములను అసైన్డ్ చేశారు. ఇందులో సుమారుగా 5,342 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి.

### దేవాలయ శాఖ భూములను అన్యాక్రాంతం చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉపేక్షించం

### ఎండోమెంట్ కమీషనర్ కే.మదన్‌మహేంద్రకుమార్

దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే ఆలయాల భూములను అన్యాక్రాంతం చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ కే.మదన్ మహేంద్రకుమార్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయ శాఖ పరిధిలో గల జనగామ, యాదాద్రి, భువనగిరి, సూర్యాపేట జిల్లాల పరిధిలోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూములకు వద్ద సంబంధించిన దేవాలయాల పేరిట బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ భూములను కాపాడేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

# పోలింగ్‌కు అంతా సిద్ధం

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభ ఎ న్నికల్లో ఓటర్ల చూపుడువేలుకు ఇంకు పెట్టగా ఎమ్మెల్సీ పోలింగ్‌లో ఎడమ చేతి మధ్య వేలుకు ఇంకు పెట్టనున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో నోటాకు ఓటు వేసే అవకాశం లేదు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరగుతున్నందున నోటా ఆప్షన్ ఇవ్వడం కుదరదని అధికారులు స్పష్టం చేశారు. పోలింగ్ అధికారులు ఇచ్చే స్కెచ్ పెన్‌తో మాత్రమే బ్యాలెట్ పేపర్ పై ఓటర్లు ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేయాల్సి ఉంటుంది. ఓటర్లు అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను నేడు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేశారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసేవారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు పనివేళల సమయాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఓటు హక్కు మాత్రం వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం సూచించింది. పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలో 12 జిల్లాలు, 34 నియోజకవర్గాలు ఉన్నాయి. 605 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. సూర్యాపేటలో 71, నల్లగొండలో 97, యాదాద్రి భువనగిరి జిల్లాలో 37, సిద్దిపేటలో 5, జనగాం 27, హనుమకొండ 67, వరంగల్ 59, మహబూబాబాద్ 36, ములుగు 17, జయశంకర్ భూపాలపల్లి 16, భద్రాద్రి 55, ఖమ్మం 118, మొత్తంగా 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వెబ్ కాస్టింగ్ కేంద్రాల్లో ఉంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకంగా ఉంచి అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. 800 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో జంబో బాక్సులను ఏర్పాటు చేశారు. 12 నియోజకవర్గాలలో 4,63,839 మంది ఓటర్లు నమోదు అయ్యారు. పురుషులు 2,88,189 మంది, మహిళలు 1,75,645 మంది, ట్రాన్స్ జెండర్స్ ఐదుగురు నమోదు అయ్యారు. సిద్దిపేట జిల్లాలో 4,679 మంది ఓటర్లు, జనగాం జిల్లాలో 23,419 మంది ఓటర్లు, హనుమకొండ జిల్లాలో 43,729 మంది ఓటర్లు, వరంగల్ జిల్లాలో 43,812 మంది ఓటర్లు, మహబూబాబాద్ జిల్లాలో 34,933 మంది ఓటర్లు, ములుగు జిల్లాలో 10,299 మంది ఓటర్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12,535 మంది ఓటర్లు, భద్రాద్రి జిల్లాలో 40,106 ఓటర్లు, ఖమ్మం జిల్లాలో 83,879 ఓటర్లు, భువనగిరి జిల్లాలో 34,080 మంది ఓటర్లు, సూర్యాపేట జిల్లాలో 51,497 మంది ఓటర్లు, నల్లగొండ జిల్లాలో 80,871 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వీరంతా నేడు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్న సంగతి తెలిసిందే. పోలింగ్‌కు సరిపడా సిబ్బందిని నియమించారు. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలను కల్పించారు. జూన్ 5న కౌంటింగ్ ప్రారంభం కానుంది. జూన్ 6,7 తేదీలలో కూడా కౌంటింగ్ కొనసాగనుంది. పోలింగ్ సమయం ముగియగానే బ్యాలెట్ బాక్స్‌లన్ని ఎంత రాత్రి అయినా నల్లగొండకు చేర్చి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచనున్నారు. పోలింగ్ పూర్తి అవగానే బ్యాలెట్ బాక్స్‌లను సీల్ చేసి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 50 మంది ఓటర్లకు ఒక స్కెచ్ పెన్ ఇచ్చారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను క్లోజ్ కంటైనర్‌లో నల్లగొండకు తరలించాలని జిల్లా ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ శాతాన్ని తెలియజేసేందుకు టీములను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్స్‌ను తీసుకురాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే




భువనగిరి ప్రభాతవార్త: పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పోలింగ్ అధికారులకు సూచించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పురస్కరించుకొని ఆదివారం ఆయన రాయగిరి విద్యాజ్యోతి హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్రతో కలిసి సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ స్వీకరిస్తున్న పోలింగ్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ.. మీకు కేటాయించిన పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని రేపటి పోలింగ్ కోసం అన్ని సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించబడుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 7784 మంది స్త్రీలు, 12,421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 5458 మంది స్త్రీలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని తెలిపారు.

# పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం : ఆర్డిఓ శేఖర్‌రెడ్డి

### కేంద్రాలకు తరలి వెళ్లిన సామాగ్రి, సిబ్బంది

చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వాహకు సర్వం సిద్దమైంది. చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఆదివారం చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాలకు సంబంధించిన 15 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని తీసుకుని సిబ్బంది తరలి వెళ్లారు. ఎన్నికల నిర్వాహణ కోసం 4 రూట్లుగా విభజించి సామాగ్రిని ప్రత్యేక బస్సుల్లో తరలించారు. చౌటుప్పల్ మండలంలో పురుషులు 2184, మహిళలు 1670 మందితో కలిసి 3854 మంది ఓటర్లు కలిగి ఉన్నారు. నారాయణపురంలో పురుషులు 1184, మహిళలు 713 మొత్తం 1897 మంది, భూదాన్‌పోచంపల్లి మండలంలో పురుషులు 1129 మంది, మహిళలు 837 మందితో కలిసి 1966 మంది, రామన్నపేట మండలంలో పురుషులు 1666, మహిళలు931 మందితో కలిసి 2597 మంది, వలిగొండ మండలంలో పురుషులు 2254, మహిళలు 1307లతో కలిసి 3561 మంది వెరసి డివిజన్‌లో మొత్తం పురుషులు 8417, మహిళలు 5458 కలిపి మొత్తం



13875 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. కాగా ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ జిల్లా హన్మత్ కె.జెండగ్, జెసి బెన్‌షాలోమ్‌లు సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని తరలిస్తున్న తీరును వారు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎఓ శ్రీనివాస్, ఆయా మండలాల తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పిడుగు పాటుకు ఎద్దు మృతి

హాలియా, ప్రభాతవార్త, మే 26:



పిడుగు పడి ఎద్దు మృతి చెందిన సంఘటన హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అంజనేయరైస్ మిల్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. బొద్దు పల్లి లింగయ్య గత 20 సంవత్సరాల నుండి గంగిరెద్దులను ఖడిస్తూ జీవనం కొనసాగించే వాడు. అదివారం ఒక్క సారిగా ఉరుములు , మెరుపులతో కూడిన అకాల వర్షంతో పడిన పిడుగు పాటుకు సుమారు 80 వేల రూపాయల విలువ చేసే ఎద్దు మృతి చెందినట్లు లింగయ్య లబోదిబోమంటున్నాడు. తనను ప్రభుత్వం అదుకోవాలని కోరారు.

### ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



బీబీనగర్, మే 26 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో ఆదివారం జోడిమెట్ల నీలిమ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నీలిమ ఆస్పత్రి 50 శాతం డిస్కౌంట్‌తో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఆదివారం నిర్వహించిన శిబిరంలో సుమారు 736 మంది రోగులను పరిశీలించి ఉచితంగా సమకూర్చిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిఇఒ నీలిమ, ఆర్గనైజర్ భరత్‌రెడ్డి, వైద్యులు హరీష్, స్నేహ, నాయకులు ఎండి.మున్నా, జంగయ్య, పెంటబోయిన ఎట్టయ్య, ఆరుమూళ్ల బాలరాజు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

### ఎక్సైజ్ దాడులు, రెండు కేసులు నమోదు

- 10 లీటర్ల నాటుసారా, 100 కేజీల బెల్లం స్వాధీనం
- 45 లీటర్ల మద్యం పట్టివేత

**హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం కొత్తదొనబండతండాకు చెందిన బాణోతు రంగ, బాణోతు సోముడు అనే వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై 10 లీటర్ల నాటుసారా, 100 కేజీల బెల్లం బస్తాను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు



ఆదివారం పట్టుకొని రెండు బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలో వై.వరలక్ష్మి బెల్ట్ షాప్‌లో 45 లీటర్ల మద్యం సీసాలు ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడిచేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ జిన్నె నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, రవికుమార్, గోపిరెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### ఈదురు గాలితో కూడిన వర్షం

బీబీనగర్, మే 26 ప్రభాతవార్త





బీబీనగర్ మండలంలోని రాయరావుపేట, జమీలాపేట గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలితో కూడిన వర్షం కురిసింది. దీంతో ఇరు గ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపడటంతో విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది. భారీ వృక్షాలు సైతం నెలకొరిగాయి. సంఘటన స్థలాలను మాజీ సర్పంచ బోర్ర సంతోష రమేష్ సందర్శించారు. సంఘటన వివరాలను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ద్వారా అధికారులకు తెలియజేశారు. అధికారులు వెంటనే చేరుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

### చికిత్స పొందుతూ యువకుడు మృతి

మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త



కడుపు నొప్పి భరించలేక క్రిమిసంహారక మందు సేవించి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలం బాబుసాయిపేట గ్రామానికి చెందిన గల్లీపోగు సామేలు(27)గత కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఈనెల 23న ఇంట్లో ఎవరులేని సమయంలో క్రిమిసంహారకమందు సేవించినట్లు తెలిపారు. బాధితుడిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న యువకుడు ఈనెల 25న రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు.

### బెల్ట్ షాపుపై దాడి, కేసు నమోదు



హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీ వద్ద ఉన్న వరలక్ష్మి



కూల్ డ్రింక్ షాప్‌లో అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య ఆదివారం తెలిపారు. కూల్‌డ్రింక్ షాప్ యజమాని యాతం గోవిందరెడ్డి కూల్ డ్రింక్ షాప్‌లో 59 క్వార్టర్ బాటిళ్ళు, 69 బీర్ సీసాలు, 90ఎంఎల్ 24 బాటిల్స్ ఈ సందర్భంగా పట్టుకొని యాతం గోవిందరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త



ఇటీవలి పాము కాటుతో మృతి చెందిన ఆరవ వార్డు మాజి సభ్యులు శేపూరి రాజు మృతి పట్ల నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆదివారం రాజు దశదిన కర్మ సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు వారి నివాసానికి వెళ్ళి రాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పార్టీలకతీతంగా ఎమ్మెల్యే వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించి తక్షణ సహాయంగా ఎమ్మెల్యే పంపిన పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికిఅందజేశారు.నివాళులు అర్పించిన వారిలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సలివేరు గిరి, శంకర్,మాదాసు విజయ్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### అకాల వర్షాలకు అపార నష్టం

చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త





చౌటుప్పల్ మండలంలో ఆదివారం కురిసిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు భారీ ఆస్తినష్టం జరిగింది. వలిగొండ రోడ్డులో గల విద్యుత్ స్తంభాలు నేలమట్టం అయ్యాయి. దీంతో విద్యుత్ అంతరాయం నెలకొంది. లక్కారంకు చెందిన ఏనుగు నర్సిరెడ్డికి వ్యవసాయ బావి వద్ద రేకుల షెడ్ గాలి వానకు నేలమట్టం అయ్యింది. అదే విధంగా కుంట్లగూడెం, మందోళ్లగూడెం, చౌటుప్పల్, తాళ్లసింగారం గ్రామాల్లోని పలు రేకుల షెడ్లు ధ్వంసమయ్యాయి. దీంతో రూ.లక్షల ఆస్తినష్టం జరిగిందని, తమకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో జరిగిన నష్టంపై అంచనా వేసి పరిహారం అందించాలని కోరుతున్నారు.

# ఎక్సైజ్ దాడులు, రెండు కేసులు నమోదు

**- 10 లీటర్ల నాటుసారా, 100 కేజీల బెల్లం స్వాధీనం**

**- 45 లీటర్ల మద్యం పట్టివేత**



**హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం కొత్తదొనబండతండాకు చెందిన బాణోతు రంగ, బాణోతు సోముడు అనే వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై 10 లీటర్ల నాటుసారా, 100 కేజీల బెల్లం బస్తాను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు ఆదివారం పట్టుకొని రెండు బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలో వై.వరలక్ష్మి బెల్ట్ షాప్‌లో 45 లీటర్ల మద్యం సీసాలు ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడిచేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ జిన్నె నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, రవికుమార్, గోపిరెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపుపై దాడి, కేసు నమోదు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీ వద్ద ఉన్న వరలక్ష్మి కూల్ డ్రింక్ షాప్‌లో అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య ఆదివారం తెలిపారు. కూల్‌డ్రింక్ షాప్ యజమాని యాతం గోవిందరెడ్డి కూల్ డ్రింక్ షాప్‌లో 59 క్వార్టర్ బాటిళ్లు, 69 బీర్ సీసాలు, 90ఎంఎల్ 24 బాటిల్ స ఈ సందర్భంగా పట్టుకొని యాతం గోవిందరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# అర్చకుని కుటుంబాన్ని పరామర్శించిన రేగట్టె

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న సతీష్ శర్మ గారి మాతృమూర్తి ఇటీవలి అకాల మరణం చెందారు. ఆదివారం ఆమె దశదిన కర్మ సందర్భంగా నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి వారి నివాసానికి వెళ్ళి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ , తాజా మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ, బండమీది లింగస్వామి తదితరులు ఉన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

*అనంతగిరి ప్రభాతవార్త:*

నేడు జరిగే పట్టాభద్రుల వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు పూర్తయినవని తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. 466, 467 రెండు బూతులలో మండల వ్యాప్తంగా 1310 పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించు కోనున్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పట్టభద్రులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**–కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 22 పోలింగ్ కేంద్రాలు**

**–ఓటు హక్కు వినియోగించుకోనున్న 12185 పట్టభద్రులు**

**కోదాడ ప్రభాతవార్త:** నేడు జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలకు కలిపి 12185 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంతో కలిపి 22 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతగిరి మండలంలో 1310 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలు, చిలుకూరు మండలంలో 2207 ఓటర్లకు 4 పోలింగ్ కేంద్రాలు, కోదాడ మండలంలో 5327 ఓటర్లకు 12 పోలింగ్ కేంద్రాలు, మునగాల మండలంలో 2028 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలు, నడిగూడెం మండలంలో 1313 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సిబ్బందికి ఓటర్లకు కావలసిన సదూాయాలను ఎన్నికల అధికారి ఆర్డీవో సూర్యనారాయణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామగ్రితో సహా చేరుకున్నారు.

# పోలింగ్ స్టేషన్‌లకు చేరిన ఎన్నిక సామాగ్రి: ఆర్డీవో

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్‌లకు ఎన్నిక సామాగ్రి చేరినట్లు సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పురస్కరించుకొని ఆదివారం పోలింగ్ స్టేసన్ సామాగ్రి అందించినట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నిక జరుగుతుంది అన్నారు. పట్టభద్రులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు ఎన్నిక నిర్వహణ అధికారి జగ్గు నాయక్, కార్యదర్శి ఫరీద్, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ సంధ్యారాణి, ఆశ వర్కర్ అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట కాలువను మురికి కాలువగా

*మునగాల ప్రభాతవార్త:*



వ్యవసాయ పంట కాలువను మురికి కాలువగా మార్చిన సంఘటన మండల పరిధిలోని బరాకది గూడెంలో చోటుచేసుకుంది. వివరాలు కెళ్తే గ్రామంలో ప్రాథమిక పాఠశాల వెంబడి ఉన్న వీధుల్లో నీరు పోవడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఏకంగా వ్యవసాయ పంట కాలువని డ్రైనేజీగా మార్చడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు వ్యవసాయ సీజన్ లేకపోవడంతో మురుగునీరు ప్రవహించినప్పటికీ ఏం నష్టం లేదని, ఇకపై పంట వేసి సమయంలో మురుగు నీరు రావడంతో పంట దెబ్బతినే అవకాశం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు డ్రైనేజీ లేకుండా గ్రామస్తులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## కోదాడ వార్త



# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం,మే26,ప్రభాతవార్త :*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. నడిగూడెం, బాలుర ఉన్నత పాఠశాలలో 486, 487 రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిబ్బంది పోలింగ్ మెటీరియల్‌తో ఆదివారం మధ్యాహ్నం కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలోని 15 గ్రామాలలో 1,313 మంది పట్టభద్రులు నేడు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. 100 మీటర్ల పరిధిలోపు ఆంక్షలను అమలు చేస్తున్నారు. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

*నడిగూడెం,మే26,ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణలో భాగంగా ఆదివారం పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ పరిశీలించారు. సౌకర్యాల ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్స్ ఆంజనేయులు, ఆర్రై గోపాలకృష్ణ, ఎంసీసీ సయ్యద్ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం మంజూరు చేయాలి

*నడిగూడెం,మే26, ప్రభాతవార్త:*

ఈ నెలలో నాలుగైదు సార్లు వీచిన ఈదురుగాలులకు మామిడి, నిమ్మ తోటలు దెబ్బ తిన్నందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం మంజూరు చేయాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈదురుగాలులకు మామిడి, నిమ్మ కాయలు, నేల రాలి, చెట్లు కూలీపోయి, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. పంట చేతికి వచ్చే సమయానికి ఈదురుగాలులు రావడంతో పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లిందని అన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. తోటలను కాంట్రాక్ట్ తీసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**చిలుకూరు, మే 26 ప్రభాతవార్త :** మండలంలో నేడు జరుగు నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నిక పురస్కరించుకోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్ధార్ ధృవకుమార్ ఆదివారం తెలిపారు. మడలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎర్పాట్ చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా 2207 ఓట్లు ఉన్నట్లు తెలిపిరు. హైస్కూల్‌లో ఒకే చోట 4 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్ చెశారు. మండలంలో 1538 మంది పురుషులు, 669 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విదించారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సురబి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మంజుల, సీతయ్య తదితరులు ఉన్నారు.



# రోడ్డుపై పారుతున్న మురుగు నీరు...పట్టించుకోని అధికారులు

**ఒక రాజకీయ నాయకుని స్వార్థం కారణంగా.....**

**రోగాలబారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు**

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*

ఒక రాజకీయ నాయకుని స్వార్థం కారణంగా మొత్తం కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ కాలనీ వాసులు.వివరాలలోకి వెళ్ళగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని 5వ వార్డు కాలనీ వాసులు తమ కాలనీలో రోడ్డుపై మురుగు నీరు పారుతుందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని , మురుగు నీరు పారడం వల్ల రోడ్డుపై దుర్వాసన, దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో సర్పంచ్ మరియు పాలక మండలి సభ్యులకు కూడా తమ సమస్యలను తెలిపినా వారి పట్టించుకోలేదని, ఇప్పుడు గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఆయన స్పందించడం లేదని వారు వాపోయారు.5వ వార్డులో మెయిన్ రోడ్డునుండి కాలనీలోకి వెళ్ళాలంటేనే వెళ్ళలేని పరిస్థితి ఉందని , రోడ్డంతా మురుగు నీరు నిండి



రాకపోకలకు వీలులేకుండా ఉండడంతో పాటు,అసలే ఎండాకాలం సెలవులు కావడంతో చిన్న పిల్లలు వీధుల్లో ఆడుకోవాలంటే కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దోమలకారణంగా రోగాల బారిన పడుతున్నారని వారు తమ బాధను వెలిబుచ్చుకున్నారు.అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేదంటి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.ఒక్క రాజకీయ నాయకుని కోసం ఇంతమందిని బాధపెట్టడం సరైంది కాదని వారు అన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఆర్ఎంపి

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*




గ్రామ ఆర్ఎంపిగా ఎంతో కాలం నుండి ప్రజల అనారోగ్యాలకు తగిన వైద్యం చేస్తూ ఉండడమే కాకుండా రోడ్డుపై ఉన్న అభాగ్యులకు కూడా తనకు తోచిన విధంగా సహాయపడుతున్నారు పట్టణ కేంద్రానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ మార్క నారాయణ.ఆరోగ్య పరిరక్షణ కొరకు మంచి ఆహారంతో పాటు నడక, యోగా వంటివి కూడా అవసరమని అందరికీ చెప్పడమే కాకుండా తాను కూడా క్రమం తప్పకుండా ప్రతి రోజు వాకింగ్‌కు వెళ్ళి అందరికీ ఆదర్శంగా నిలిచే ఆయన తాను వాకింగ్‌కు నిత్యం వెళ్ళే చోట ఏ దిక్కూ లేకుండా ఉన్న అభాగ్యులకు వారి ఆకలి , దాహార్తిని తీర్చి సహాయం అందిస్తున్నారు.ప్రతి నిత్యం వారికి నీళ్ళు ఆహారం వంటివి అందజేసి వైద్యునిగానే కాకుండా సమాజ సేవద్వారా తన మానవత్వాన్ని చాటుకున్నారు.ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారికి సహాయపడాలని ఆయన ఎల్లవేళలా ఇచ్చే సందేశాన్నే ఆచరణలో చూపారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం**

**ఆలయ అభివృద్ధికి తన వంతుగా ఐదు లక్షలు విరాళం**

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి – గోవిందమాంబల కళ్యాణోత్సవం ఆదివారం ఆలయ ప్రాంగణంలో కన్నుల పండువగా అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ 6వ వర్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కళ్యాణోత్సవంలో మండలం నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మంగారి కళ్యాణోత్సవాన్ని తిలకించి తరించారు.ఆలయ చైర్మన్ చొల్లేటి బ్రహ్మచారి సుభద్ర దంపతులు , కమిటి సభ్యులు గుంటోజు రమేశ్,గడగోజు కృష్ణమాచారి జయలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారి కళ్యాణోత్సవంలో భాగస్వాములయ్యారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కళ్యాణోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి గుడిని మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని, ఆయన కాలజ్ఞానంతో మనకు ఎంతో ముందు జరిగే విషయాలను కూడా తెలియజేసిన మహానుభావులని అన్నారు.ఆలయ అభివృద్ధికి తాను సహకరిస్తానని తెలుపుతూ 5 లక్షల



రూపాయల విరాళాన్ని ప్రకటించారు.ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే విరాళం ప్రకటించడం పట్ల ఆలయ కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.అర్చకులు బేధోజు సత్యనారాయణ, సిద్ధాంతి నాగారు జ్జన, సత్యనారాయణ శర్మ, అనంతాచార్యులు కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కన్నువిందుగా ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను విహరింపచేశారు.అనంతరం తీర్థ ప్రసాదాలు,మహాఅన్నప్రసాదము భక్తులకు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ వ్యస్థాపకులు పెందోట సోము, కమిటి సభ్యులు చొల్లేటి శ్రీనివాసాచారి, భిక్షమాచారి, గడగోజు సత్యనారాయణ, నాగాచారి, యాదాచారి, జానాచారి, సుధీర్ బాబు, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, గ్రామస్థులు, దాతలు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు తప్పక గెలిపించాలి


*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



ఎటువంటి పరిస్థితిలో ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా అందిరికీ సుపరిచితులైన తీన్మార్ మల్లన్న సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే సామర్థ్యం గల వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.సోమవారం జరుగన్ను నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞులైన పట్టభద్రులను, విద్యావంతులను ,ఉద్యోగులను ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున మల్లన్నకు పూర్తి మద్దతునిస్తూ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.మల్లన్న గెలుపుకు కృషి చేయాలని జెరిపోతుల భరత్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కోరారు.

# ఈదురు గాలులకు ధ్వసంమైన ఇండ్ల పైకప్పులు

*సంస్థాన్‌నారాయణపురం, మే 26 ప్రభాతవార్త*





సంస్థాన్‌నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం వీసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఇండ్ల పైకప్పు రేకులు ధ్వంసమయ్యాయి. విద్యుత్ వైర్లు తెగిపోయి అంతరాయం కలిగింది. అనంతరం విద్యుత్ అధికారులు విద్యుత్ వైర్లను సరి చేసి పునరుద్దరించారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*




నేడు నిర్వహించనున్న నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సర్వం సిద్ధం చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై అంతిరెడ్డి మరియు సిబ్బంది తెలిపారు.ఆదివారం జిల్లాపరిషత్ ఉన్నపాఠశాలకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, బాలెట్ బాక్సులతో చేరుకున్నారు.ఎటువంటి ఆటంకం లేకుండా పోలింగ్ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలు కూడా తమకు సహకరించి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని వారు కోరారు.మండలంలో మొత్తం రెండు పోటింగ్ స్టేషన్లకు గాను 2327 మంది పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకున్నారని, వారిలో పురుశులు 1438, స్త్రీలు 889 ఉన్నారని వారు తెలిపారు.ఉదయం 9 నుండి సాయంకాలం 4 గంటల వరకు పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియయోగించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.రాజ్యాంగం మనకు ఇచ్చిన ప్రాధమిక హక్కును సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

# జైనపల్లి చిన్నారులను అభినందించిన రామకృష్ణ మఠం ప్రతినిధులు

*బీబీనగర్, మే 26 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో జైనపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు శ్రీహిత, జీవిక, క్రితి, శ్రీనిక, మౌనిష్‌రెడ్డి, అక్షిత్‌రెడ్డి, శ్రీహన్‌రెడ్డిలు పలు సామాజిక సేవా కార్యక్రమకాలను నిర్వహించి గ్రామ ప్రజలు, భక్తుల ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని మఠం రపతినిధులకు అందజేయగా, చిన్నారులను రామకృష్ణ మఠం ప్రతినిధులు అభినందిస్తూ చిన్నారుల ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని నిరుపేదల సంక్షేమానికి వినియోగించన్నుట్లు వారు తెలిపారు.



# వాణిజ్య అవసరాల నిమిత్తం మూడు చెరువుల నుంచి మట్టి తరలింపునకు అనుమతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

వాణిజ్య అవసరాల నిమిత్తం మూడు చెరువుల నుంచి మట్టి తరలింపునకు అనుమతి మంజూరు చేశామని రామగుండం నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శరత్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండంనియోజక వర్గంలోని అంతర్గాం మండలంలోని ముర్మూర్ గ్రామంలో ఉన్న ముర్మూర్ చెరువు పూడిక తీత పనులలో భాగంగా మట్టిని వాణిజ్య అవసరాల నిమిత్తం తీసుకునేందుకు ఎస్‌హెచ్‌ఆర్ బ్రిక్స్, ఎఎస్‌ఆర్ బ్రిక్స్‌లకు, , పాలకుర్తి మండలంలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలోని పెద్ద చెరువు మట్టిని వాణిజ్య అవసరా నిమిత్తం తీసుకునేందుకు శ్రీ దుర్గాదేవి బ్రిక్స్ వారికి అనుమతి మంజూరు చేశామని రామగుండం నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వర్షాకాలం వచ్చిందంటే నరకయాతన

**వర్షం నీరు,చెరువు కట్ట ఊటతో ఇండ్లన్నీ జలమయమవుతాయి.**
**గత యాభై ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్నా వారు లేరు.**
**నడికూడ మండలం నార్లాపూర్ గ్రామస్తుల ఆవేదన..**





*నడికూడ,(ప్రభాతవార్త):* హన్మకొండ జిల్లా నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో వర్షాకాలం వచ్చిందంటే వర్షాకాలం ముగిసే వరకు ప్రతి ఏటా నరకయాతన అనుభవిస్తున్నామని గ్రామం లోని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ఆనుకుని ప్రవహించే వాగు వరద ఇండ్లలోకి చేరి ఇండ్లన్ని నీటి మయమవుతుంటాయి. ఒక్కోసారి రాత్రి నిద్రిస్తున్న సమయంలో వరద నీరు ఇండ్లలోకి చేరిన సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు.మరో పక్క గ్రామంలోని ఊరి పెద్ద చెరువు కింద ఉన్న ఎస్సీ కాలనీలో వర్షం నీటికి,చెరువు నీరు ఊట పడి ఇండ్లన్నీ నీటిమయమై ఇండ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొంటుంది.భారీ వర్షాలు పడినప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఉంటామని అక్కడి కాలనీ వాసుల ఆవేదన.గత ఏడాది రాత్రికి రాత్రి పడిన భారీ వర్షానికి అనేక ఇబ్బందులు పడినట్టుగా చెబుతున్నారు.వర్షాకాలం మొదలైనప్పటి నుండి ముగిసే వరకు మా గోస అంతా ఇంతా కాదని వర్షం పడితే నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు.సంబంధిత అధికారులు ముంపు ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ వర్షాకాలం మొదలైందంటే భారీ వర్షాలకు నరకయాతన తప్పదని గ్రామంలోని ఆ కాలనీకి సంబంధించిన పలువురు ఆవేదన చెందుతున్నారు. చెరువు కట్ట కింద ఉన్న ఎస్సీ కాలనీలో దాదాపుగా 50కి పైగా కుటుంబాలు నివసిస్తున్నారు. ప్రతీ వర్షాకాలంలో చెరువు నీరు ఊట రూపంలో ఇండ్లలోకి చేరి ఇండ్లన్నీ నిండిపోతుంటాయి.ఇండ్లలోకి చేరిన నీటిని కూలర్ మోటార్లతో బయటకు ఎత్తిపోసుకుంటూ భారీ వర్షాలు పడినపడినప్పుడు కొన్ని కుటుంబాలు నివాసం ఉండలేకుండా ఉండడంతో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిదులు గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వసతే వారికి దిక్కవుతుంది.గత ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడ్డామని వర్షాలు పడినప్పుడు గత ఎమ్మెల్యేతో పాటు అధికారులు కూడా వచ్చి మా పరిస్థితి చూసి వెళ్తుంటారని కాని మా సమస్యకు శాశ్వత విముక్తికి ఏమి చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు.గత యాభై ఏండ్లుగా ఇలాగే ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు మారుతున్నాయి,నాయకులు మారుతున్నారు గాని మా సమస్యను పట్టించుకునే వారు లేరని ఈ సారి కూడా ఇబ్బందులు తప్పేలా లేదని వారు బాధపడుతున్నారు.

**వేరే చోట ఇంటి స్థలాలు కేటాయించాలి - ఆ కాలనీ మహిళలు**

ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామంలోని ఆ కాలనీలో కొందరు మహిళలు ఆందోళన చెందుతున్నారు.మా ఓట్ల కోసం నాయకులు తిరుగుతారు కాని గెలిచిన తర్వాత మా సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో ఎవరూ పట్టించుకోలేదని ఈ ప్రభుత్వంలోనైనా పరకాల ఎమ్మెల్యే మా సమస్యను పట్టించుకొని మాకు వేరే చోట ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్రూంలు మంజూరు చేయించాలని వారు కోరుతున్నారు.

## దెబ్బతిన్న విద్యుత్ స్తంభాను పరిశీలించిన ఎస్సీజీ సత్యనారాయణ

*మల్లాపూర్, (ప్రభాతవార్త):* దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించిన ఎస్సీబీ సత్యనారాయణ ఆదివారం రోజున స్తంభాలను పరిశీలించారు. శనివారం సాయంత్రం గాలి వర్షానికి బీభత్సానికి దెబ్బతిన్న స్తంభాలను సుమారు 11 కేవీ స్తంభాలు 18 స్తంభాలు 23 గాలి బీభత్సానికి నేలకూలాయి. వీటిని పరిశీలించారు. అనంతరం వీటిని వెంటనే స్తంభాల మెటీరియల్ని అందజేసి విద్యు ప్రతిపదికన పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈయన వెంట తిరుపతి ఏడీ శ్రీనివాసరావు ఏఈ వినీత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



*చెన్నారావుపేట, మే 26, (ప్రభాతవార్త):* కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి, చౌళ్లతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బీసీ సెల్ మండల నాయకులు కాసాని కొంరయ్య, రెడ్డబోయిన శ్రీశైలం, విద్యాకమిటీ చైర్మన్ కాసాని రవి, కాసాని రాజాలు, మేడిపల్లి సంపత్, వెంకన్న, కంచ కుమార్, వెంకన్న, భూక్య రవీందర్, ఛత్రునాయక్‌తో పాటు 50మంది కార్యకర్తలు పార్టీ కార్యాల యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.ప్రతీ కార్యకర్తకు ప్రభుత్వ పథకాలు అందించి ఆదుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అండె వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్, వట్టె తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, వట్టె శ్రీనివాసరెడ్డి, గుండ్లపెల్లి కర్ణాకర్ గౌడ్, బొమ్మెర కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి




*పర్వతగిరి, మే 26, (ప్రభాతవార్త):* ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ఈస్ట్ జోన్ డిసిపి పి.రవీందర్ సోమవారం జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పర్వతగిరి హైస్కూల్‌లోని పోలింగ్ స్టేషన్స్ 138, 139 భద్రత ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కార్యక్రమం సజావుగా కొన సాగేట్లు సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో మౌళిక సదుపాయల కల్పన సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపితో పాటు పర్వతగిరి ఎస్ఐ జి.వెంకన్న పాల్గొన్నారు.

# అజర ఆస్పత్రిలో (టిఏవిఐ) ప్రక్రియతో మరో అద్భుత విజయం

**విజయోత్సవంలో కార్డియాలజీ బృందం**



*పోచమ్మ మైదాన్, మే 26, (ప్రభాతవార్త):* కార్డియోవస్కులర్ కేర్లో అగ్రగామిగా ఉన్న అజర ఆస్పత్రిలో కార్డియాక్ డిపార్టుమెంట్‌లో మరో గొప్ప విజయాన్ని సాధించింది. 87 ఏండ్ల ఏ అజర ఆస్పత్రిలో ట్రాన్స్కథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టిఏవిఐ) ప్రక్రియ ద్వారా ఆమె సంపూర్ణంగా కోలుకున్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

**క్లిష్టమైన వైద్య చరిత్ర**

ఎ అనే పేషంట్ హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్రానిక్ ఆబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిజీస్ వంటి సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు ఆమె తీవ్రమైన బృహద్ధమని కవాటన స్టెనోసిస్ తో బాధపడుతూ అనేక ఆస్పత్రుల నుండి వైద్య సాయం కోరినప్పటికీ ఆమె పరిస్థితి అపరిష్కృతంగా ఉండిపోయింది.

**అజర ఆస్పత్రి కొత్త ఆశ**

అజర ఆస్పత్రికు ఆమె వచ్చిన తర్వాత ప్రముఖ కార్డియాలజిస్ట్ టీం రోగి పరిస్థితిని విశ్లేషించి తగిన చికిత్స ప్రణాళికను వేగంగా రూపొందించింది. కాథెటర్ ఆధారిత (టిఏవిఐ) ప్రక్రియను ఎంచుకోవడం ద్వారా దెబ్బ తిన్న బృహద్ధమని కవాటాన్ని కృత్రిమ కవాటంతో భర్తీ చేయాలని నిర్ణయించారు.

**విజయవంతమైన ప్రక్రియ**

అజర ఆస్పత్రిలో అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానంతో పాటు నిష్ణాతులైన వైద్యుల నైపుణ్యంతో నిర్వ హించబడిన ఈ ప్రక్రియ ఎ వరూ ఊహిం చని విధంగా అద్భుతమైన విజయాన్ని సాధించింది. రోగి ఏ గుండె పనితీరు మొత్తం శ్రేయస్సులో గణనీయమైన మెరుగుదలను అనుభవిస్తున్నారు.

**కార్డియాలజీ బృందం సంతృప్తి**

తాము ఎంతో బాధ్యతతో కట్టుబడి ఉన్నామని విజయవంతమైన టిఏవిఐ ప్రక్రియ తమకు ఒక మైలు రాయి అని కార్డియాలజీ డిపార్టుమెంట్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.

**శ్రీమతి ఏ కార్డియాలజీ బృందానికి కృతజ్ఞతలు**

పూర్తిగా కోలుకుంటున్న రోగి ఏ అజర ఆస్పత్రి వైద్య బృందానికి ముఖ్యంగా కార్డియాలజీ డిపార్టుమెంట్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు అజర ఆస్పత్రిలోని వైద్యులు సిబ్బందికి వారి సంరక్షణ నైపుణ్యంతో పాటు రోగుల పట్ల శ్రద్ధకు చాలా కృతజ్ఞతలు. ఈ టిఏవిఐ ప్రక్రియ నా పూర్వ ఆరోగ్య శక్తిని తిరిగి పొందే అవకాశం ఇచ్చిందని ఆమె తెలిపారు.

**ఆరోగ్య సంరక్షణలో అజర ఆస్పత్రి ప్రాధాన్యత కొనసాగుతుంది**

ఈ అరుదైన విజయం అజర ఆస్పత్రిను హృదయ సంబంధ సంరక్షణలో అగ్రగామిగా మరింత పటిష్టం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో పాటు రోగుల శ్రేయస్సు పట్ల దయా దృక్పథంతో అజర ఆస్పత్రి మెడికల్ ఎక్స్‌లెన్స్ పట్ల తమ నిబద్ధతను నిరంతరం కొనసాగిస్తూనే ఉంటుందని అజర హాస్పిటల్స్ సీఈఓ టి.వెంకటేశ్ తెలిపారు.

# నేడు బ్యాలెట్ పోరు

*పరకాల-(ప్రభాతవార్త):* వరంగల్,ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల బ్యాలెట్ పోరు సోమవారం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా జరగనుంది.ఈ ఎన్నికలు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటలకు ముగియనున్నాయి.ఈ ఎన్నికలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.పరకాల పట్టణంలో 6 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు.సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.ఒకవేళ స్లిప్‌లు కలిగి క్యూలో ఓటర్లు నిల్చొని ఉంటే వారి సంఖ్య పూర్తయ్యేవరకు పోలింగ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు అందాయి.పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు ప్రతి కేంద్రంలోనూ వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి ముగ్గురు అధికారులను అవసరమైన చోట మరొక సిబ్బందిని అదనంగా నియమించారు.పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 52మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.పరకాల నియోజకవర్గంలో 15వేల మంది ఓటర్లు తమ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ఏదైనా గుర్తింపు కార్డును ఒకదాన్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను నల్లగొండకు తరలిస్తారు.జూన్ 5న ఈ ఓట్ల లెక్కింపు ఉంటుంది.అభ్యర్థులతో పాటు నోటాకు కూడా బ్యాలెట్ పత్రంలో చోటు కల్పించారు.అభ్యర్థులపై అయిష్టత కలిగినవారు తమ ఓటును నోటా కింద ప్రాధాన్యత క్రమంలో వేయవచ్చు.బూత్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తుండడంతో అందరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.

## ప్రభుత్వ పాఠశాలల వేళల్లో మార్పు

*పోచమ్మ మైదాన్, మే 26, (ప్రభాతవార్త):* ప్రయివేటు విద్యాసంస్థలకు పోటీగా ప్రభుత్వ పాఠశాలలు ఇకపై ఉదయం 9 గంటలకే ప్రారంభం కానున్నాయి. గత ఏడాది రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 9.30కి ప్రారంభం కాగా ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం నుంచి 9 గంటలకే ప్రారంభించనున్నట్లు విద్యాశాఖ నిర్ణయించింది. ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు తిగిరి ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా ఉన్నత పాఠశాలలు 9,30 గంటలకు ప్రారంభం అవుతాయి. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మాత్రం ఉదయం 8.45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే నడుపుతారని వెల్లడించారు.

# అద్దె భవనాల్లో అధికారుల తిప్పలు తప్పేదెన్నడు

**-ఏటా లక్షల్లో అద్దెలు చెల్లిస్తున్న ప్రభుత్వం**

**-కనీస సౌకర్యాలు లేక సిబ్బంది అవస్థలు**

**-సొంత భవనాలు లేక ఏళ్లతరబడి అధికారులకు తప్పని తిప్పలు**

*మరిపెడ,మే26,ప్రభాతవార్త*

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో అధికారులు విధులు కొనసాగిస్తున్నారు. ఐసిడిఎస్ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయం, పోస్టాఫిస్, ఎస్‌బిఐ బ్యాంకు, కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్, పలు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలు, మహాత్మ జ్యోతిబాపులే బిసి గురుకుల పాఠశాల ఇలా అనేక ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో అరకొర వసతులతో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. నేటికి సొంత భవనాలు లేక లక్షల రూపాయల ప్రజల ధనం అద్దెల రూపంలో వృధా అవుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పరాయి పంచన విధులు నిర్వహించాల్సిన దౌర్భాగ్యస్థితి నెలకొంది. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రం ఆయా శాఖలకు గత ప్రభుత్వాలు నిధులు కేటాయించక



పోవడం వల్లనే సొంత భవనాలు నిర్మించ లేకపోయామనే అబిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. అద్దె భవనాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యాలయాలకు పనుల నిమిత్తం ప్రజలు చేరుకోవాలంటే అడ్రస్ సరిగా తెలియక అనేక ఇబ్బందు లకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ కార్యాలయం ఎక్కడికి మారు తుంతో తెలియని అయో మయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. అద్దె భవనాల్లో త్రాగునీరు, విద్యుత్‌సౌకర్యం, మరుగుదొడ్లు లేక మహిళలు, వృద్దులు నానా తంటాలు పడుతున్నారు. ఆసరా పెన్షన్ కొరకు వృద్దులు, వికలాంగులు పోస్టాఫిస్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. అదేవిధంగా ఐసిడిఎస్ కార్యా లయానికి, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు చిన్నా రులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కోవల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ కార్యాల యాలకు సొంత భవనాలు నిర్మించేలా సరిపడా నిధులు కేటాయించి త్వరితగతిన భవన నిర్మాణాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గూడూరు గుడిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**-అలరించిన పుష్పయాగం, ద్వాదశ వాహన సేవ**

*గూడూరు,మే26,ప్రభాతవార్త*

గూడూరులోని లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో వారం రోజుల పాటు దివ్యంగా కొనసాగిన బ్రహ్మోత్సవాల వేడుకలు శనివారం రాత్రితో ముగిసాయి. ఈ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల వరకు కొనసాగిన ఈ వేడుకలు భక్తులను ఎంతగానో అలరించాయి. చివరి రోజు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు రకాల దైవ కార్య



క్రమాలు నిర్వహించిన అనంతరం రాత్రి ఆలయ ప్రాంగాణంలో శ్రీపుష్ప యాగం కన్నుల పండుగగా జరిపారు. అనంతరం 12సేవలతో స్వామి వారిని సేవించిన భక్తులు స్వామివారికి జేజేలు పలుకుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల ముగింపు సూచకంగా ధ్వజ స్తంభానికి ఉన్న ధ్వజ పటాన్ని అర్చకులు ఉపసంహరించారు. ఆలయ స్థానాచార్యులు



వేదాంతం వరదరాజా చారి నిత్య అర్చకులు వేణు గోపాల స్వామిలతో పాటు హన్మకొండ నుండి ప్రత్యేకంగా వచ్చిన భక్తబృందం యాగ్ని కుల బృందం బ్రహ్మోత్సవాల వేడుకను తమ వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులను వాహకులను దివిటీ పట్టిన వారిని అన్ని సేవలు ఈ బ్రహ్మోత్సవాల విజయవంతం కొరకు అందించిన వారందరిని ఘనంగా సన్మానించారు. ఉత్సవాల చివరిరోజు కార్య క్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి పొల్గొనక పోయినప్పటికీ అధ్యక్షులుగా ఉన్న నునావత్ రమేష్‌నాయక్ కార్యదర్శి కల్సాని వేణుమాధవరెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎం.వెంకట్‌రెడ్డి దంపతులు, వాంకుడోతు కొమ్మాలు కట్టయ్యలతోపాటు మెరుగు నరేష్, లక్ష్మినారాయణస్వామి సేవా సమితి సభ్యులు, హనుమాన్ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, మే 26, ప్రభాతవార్త :*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7 రూట్‌లలో 17 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సిబ్బందిని పంపిణీ చేశారు. వాహనాల్లో సామాగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాలకు వెళ్లారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పటిష్టమైన పోలీస్ భద్రత నడుమ నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు ఆర్డీఓ సత్యపాల్



రెడ్డితో కలిసి పరిశీలించారు. ఎన్నికలలో జిల్లాలో 20 మంది పీఓలు, 20 మంది ఏపీఓలు, 40 మంది ఓపీవోలు, 20 మంది మైక్రో అబ్జర్వర్‌లు ఏడు రూట్‌లకు గాను తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఏడు సెక్టార్ జోనల్ అధికారులు పాల్గొన్నారు. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఏవివి స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని ఆంధ్ర విద్యాభివర్ధిని హైస్కూల్ మట్టెవాడ (ఏవివి హైస్కూల్) 1998-99లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వరంగల్ చౌరస్తాలోని ఓ ప్రయివేట్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. 25 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అంతేకాక ఆ నాడు తమకు చదువు చెప్పిన గురువులను శాలువగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఇపుడు వివిధ రంగాల్లో ఉండడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.



## ఖరీఫ్‌కు పొంచివున్న నకిలీల బెడద

**మొదటి పేజి తరువాయి :**

అడ్డదారులు తొక్కైన సరే లాభాలు గడించాలనే విధానాలనే పక్కాగా అమలు చేసే వ్యాపారస్తులు,అన్నం పెట్టే రైతుల పట్ల అదే సూత్రాన్ని అవలంబి స్తున్నారు.అక్రమదందాలను అరికట్టేందుకు సంబంధిత అధి కారులు చేస్తున్న కట్టడి చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు.దాంతో ఏటా ప్రైవేట్ ఫెర్టిలేజర్ యజమానులు చీకటి వ్యవహారం జోరుగా సాగిస్తు న్నారని,వచ్చే ఖరీఫ్‌కు సైతం నకిలి విత్తనాలు,ఎరువుల బాధలు పొంచి వున్నాయనే అభిప్రాయం రైతుల నుండి వ్యక్తమవుతున్నాయి.పరకాల మండ లంలో వర్షాభావంపై ఆధారపడి రైతులు దాదాపు 3వేల హెక్టార్ లలో సాగు చేస్తుంటారు.గొలుసుకట్టు చెరువులు,చలివాగులపై అధారపడి వరి,పత్తి ప్రధాన పంటలుగా,మొక్కజొన్న,జొన్న తదితర పంటలను సాగు చేస్తుంటారు. మండలంలో 2500పైగా రైతు కుటుం బాలు వుండగా, వ్యవసాయ కూలీలుగా 5వేల మంది ఆధారపడి వున్నారనే రికార్డులు చెపుతున్నాయి. వచ్చే వానాకాలం పంట వేసేందుకు రైతులు వేసవి దుక్కులు దున్నుతూ సన్నదం చేస్తుంటే,మరోవైపు ప్రైవేట్ వ్యాపారస్తులు కొంతమంది, రైతులను నిలువున ముంచేందుకు కాచుకుని వున్నారు. నాణ్యత కలిగిన విత్తనాలు విత్తితేనే పంట ఆరోగ్యంగా మొలకెత్త డానికి, పంట మెదిగి మంచి దిగుబడులు రావాలంటే కల్తిలేని క్రిమి సంహారక మందులు, ఎరువులు కావాలి.లాభార్జనే లక్ష్యంగా,అమాయక రైతులను నమ్మ బలికి, ప్రభుత్వ ఆమోదం లేని లూజ్‌గా విత్తనాలు అమ్మడం, అనుమతి లేని మందులు కట్టబెడుతూ నిలువునా ముంచు తున్నారు. చట్ట వ్యతిరేక వ్యవహారాలను కట్టడి చేసేందుకు,సంబంధిత అధి కారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న అక్రమ దందాలు కొనసాగుతూనే వున్నాయి.రైతులు మోసపోతూనే వున్నారు.తనిఖీలు చేయాల్సిన అధికారులు,వ్యాపారస్తులు మధ్య సంబంధాలున్నాయనే ఆరోపణలు సైతం వున్నాయి.అయితే ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసే విత్తనాలు,ఎరువులు సకాలంలో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని,తరుచు ప్రయివేట్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలి.నకిలీ విత్తనాలు అమ్మకాలు చేసే వారి లైసెన్స్‌లు రద్దు,ప్రయివేట్ దుకాణాల వద్ద ధరల పట్టిక,రైతులకు రసీదులు అందించే విధంగా చూడాలి.విడిగా (లూజ్) విత్తనాల అమ్మకాలను అరి కట్టాలి తదితర కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేసే కొంతవరకైనా ఈ నకిలీల వ్యవస్థను నివా రించవచ్చని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఎంఎల్ఎ గండ్ర

*భూపాలపల్లి, మే26, ప్రభాతవార్త*



గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో జూన్ 1 నుండి 5 వరకు జరిగే చిరుతల రామాయణం నాటిక ప్రదర్శనకు సంబందించిన ఆహ్వాన పత్రికను ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు విడుదల చేశారు. చిరుతల రామాయణ భక్త మండలి ఆద్వర్యంలో జరిగే శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ చిరుతల రామాయణ నాటిక ప్రదర్శనకు రావాలని కమిటీ సభ్యులు ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుకు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించటం జరిగింది. జూన్ 1న శ్రీసీతారామ కళ్యాణం, 2న సీతారాముల అరణ్యావాసం, 3న వాలివధ, 4న లంకా దహానం, 5న రావణ వధ కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు హాజరు కావాలని ఎంఎల్ఎను కోరారు.

## సమస్యను పరిష్కరించాలని వినతి

*ఇనుగుర్తి, మే 26, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని నెక్కొండ రోడ్డువైపు నాలుగవ వార్డులో వర్షం నీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వర్షం పడితే నీరుపోవడానికి కందకం ఉండేదని,ఈ క్రమంలో నీరు ఇండ్లలోకి రాకపోయేదని,కానీ ప్రస్తుత అకంద కాలను పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టడంతో నీరు ఇండ్లలోకి వస్తున్నందున ప్రజలు రోగాల బారిన పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమ్మూర్తి, గంజి సురేందర్‌రెడ్డి, సుంకరి శివ,సుంకరి రజిన్,నాగెల్లీ మురళి, కొనగంటి మహేందర్,దుంపల రాజయ్య,ముస్కు మహేందర్,నాగేల్లి సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు బోగీలు



**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త :** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన రైల్వే మార్గాన్ని మరమ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యాయి.. గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సికింద్రాబాద్ నుండి గుంటూర్ వైపు వెళ్తున్న విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు కూతవేట దూరంలోనే ఇంజన్ నుండి 4,5 నెంబర్ బోగీలు లూప్‌లైన్ నుండి మెయిల్‌లైన్‌కు చేరే క్రాసింగ్ వద్ద రెండు బోగీలు పక్కకు ఒరిగిపోయాయి. హఠాత్ సంఘటనతో అప్రమత్తమైన లోకో పైలట్ రైలును నిలిపివేశారు. దీంతో మరిన్ని బోగీలు పట్టాలు తప్పే ప్రమాదం తప్పింది. గూడ్స్ రైలు కావడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. రైల్వే అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. సికింద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్లే రైళ్ల రాకపోకలు అత్యధికంగా ఉంటాయి. ప్రమాదం మధ్యాహ్నం పూట జరగడంతో అందరూ అప్రమత్తమయ్యారు. ఈ మార్గంలోనే ప్రయాణించే సికింద్రాబాద్ నుండి కేరళ వైపు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద నిలిపివేశారు. మిగిలిన రైళ్లను వేర్వేరు స్టేషన్లలో నిలిపివేశారు. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు రైళ్ల నిలిచిపోవడంతో ప్రయాణికులు మంచినీరు ఆహారం కోసం తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఎండివేడిమి, ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులుపడ్డారు.





## నిలిచిపోయిన పలు రైళ్లు..దాహార్తి, ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రయాణికులు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మంచినీళ్లు, ఆహార పదార్థాలు అందజేత



### మానవత్వం చాటిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

దామరచర్ల మండలం విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు ప్రమాదంతో మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో గంటల తరబడి నిలిచిపోయిన శబరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ వేడిమికి ఉక్కపోతతో, సరైన ఆహారం, తాగునీరు వసతులు లేక ఇబ్బందులుపడుతుండడంపై సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తమ ఫౌండేషన్ సభ్యులతో స్టేషన్‌కు చేరుకొని ప్రయాణికులకు ఆహార పదార్థాలు, 3వేల వాటర్‌బాటిళ్లు, బిస్కెట్ ప్యాకిట్స్ అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే మార్గాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, పుట్టల శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, కృపయ్య బిఎల్ఆర్ బ్రదర్స్ లున్నారు.

# పోలింగ్ నిర్వహణకు పటిష్ట భద్రత





- 500 మంది పోలీసులతో బందోబస్తు
- 144 సెక్షన్ అమలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు
- ఎస్పీ రాహుల్ హెగ్డే

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ పోలింగ్‌కు సంభందించి 500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపినారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరగుతుంది అన్నారు. 16 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు. 28 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. సిసి కెమెరాలతో సర్వవేక్షణ ఉంటుంది అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలి అని ఎస్పీ కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి, క్యూలైనులో నిల్చోని ఓటు వేయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు, ప్రచారం చేయవద్దు, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లోకి అనుమతి లేదు అని గ్రహించాలి అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నది. 5గురు మించి గుంపులుగా చెరవద్దు, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు ఉంటాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు. రిసెప్షన్ సెంటర్ వద్ద పోలీస్ సిబ్బందికి బందోబస్తు విధుల నిర్వహణలో అనుసరించాల్సి న నియమ నిబంధనలను తెలియజేశారు. ఎన్నికల సామాగ్రిని తరలించటం, రోఇంచటం ప్రాథమిక విధి అని సూచించారు. ఇబ్బందులు ఏర్పడితే స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ బూతులను, మొబైల్ రూట్ వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ల వద్దన్నారు. పోలీసులు అధికారులు అనుమతి లేకుండా పోలింగ్ బూతుల్లోకి వెళ్ళవద్దన్నారు. ఇతరులను పోలింగ్ బూతుల్లోకి అనుమతించవద్దనేఇ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ పండరి, సీఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

- భూ విస్తీర్ణంలోని తేడాలే అసలు సమస్యలు
- పరిష్కారానికి నోసుకోని దరఖాస్తులు
- కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న లబ్ధిదారులు
- ఆర్ఎస్ఆర్ తేడా అంటూ దరఖాస్తులు తిరస్కరణ
- పెరిగిన విస్తీర్ణాన్ని తొలగిస్తేనే పరిష్కారం
- తహసీల్దార్లకు తలకు మించిన భారం
- అస్తవ్యస్తంగా రెవెన్యూ శాఖ




**గుండాల ప్రభాతవార్త :** ధరణి పోర్టల్ నెలకొన్న చిక్కు ముళ్ళు ఇప్పట్లో తీరే వాతావరణం కనిపించడం లేదు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో భూ సమస్యలకు చెక్కు పెడుతూ గత ప్రభుత్వం 2020 అక్టోబర్ 19న ధరణి వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల అలసత్వంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక మంది రైతులు నిత్యం తమ సమస్యల పరిష్కారం నిమిత్తం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న సంఘటనలు యాదాద్రి జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. ధరణి వ్యవస్థలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు నూతనంగా అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన వరవడికి శ్రీకారం చుట్టి గత మార్చి నెల ఒకటి నుంచి 17 వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇది ఇలా ఉండగా యాదాద్రి జిల్లా పరిధిలో సుమారుగా 8500 మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని పరిష్కరించాలని మార్చి మొదటి వారంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. అవసరమనుకుంటే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూ సమస్యల పరిష్కారానికి చెక్ పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేటికీ పరిశీలన కార్యక్రమానికి పరిమితమైనవి తప్ప ఏ ఒక్క రైతు సమస్య పరిష్కారానికి నోచుకున్నట్లు కనిపించడం లేదు. ఎప్పటికప్పుడు గత ప్రభుత్వం అనేక మార్పుల చేర్పులకు శ్రీకారం చుడుతూ నూతన మ్యాడ్యూల్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో 35 మ్యాడ్యూల్ అమల్లో ఉన్నట్లు రెవెన్యూ శాఖ పేర్కొంటుంది. ఇది ఇలా ఉండగా భూముల లెక్క తేడా తేల్చేందుకు అధికారులు కసరత్తు చేస్తే తప్ప క్షేత్రస్థాయిలో పేర్కొన్న సమస్యలకు పరిష్కారం లభించిన వాతావరణం గ్రామాల్లో కనిపిస్తుంది. వాస్తవంగా భూమి విస్తీర్ణంలో తేడాలను పరిష్కరిస్తే తప్ప భూముల క్రయవిక్రాలు, పట్టాల మార్పిడి సమస్యలు తీరే అవకాశాలు కనిపించడం లేదు. పెండింగ్ మ్యుటేషన్‌తో పాటు సర్వే నెంబర్లు, మిస్సింగ్‌తో పాటు మరికొన్ని సమస్యలను ధరణి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే క్షేత్రస్థాయిలోని రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం ఆర్ఎస్ఆర్‌లో తేడా అంటూ అనేక దరఖాస్తులు తిరస్కరణ గురి చేస్తున్నారే తప్ప పరిష్కారాన్ని మార్గానికి జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపడం లేదన్న ఆరోపణలు మూట్టకట్టుకోక తప్పడం లేదు. ఇది ఇలా ఉండగా సర్కారు వీఆర్వో, వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడంతో గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ గాడిద తప్పినట్లు అయింది. సిబ్బంది కొరతతో తహసిల్దార్ కార్యాలయంలో ఫైలు పేరుకపోతున్నాయే తప్ప పరిష్కార మార్గం కనిపించడం లేదు. ధరణిలో పూర్తిస్థాయి మ్యాడ్యూల్ లేకపోవడంతో భూ సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తే తప్ప రెవెన్యూ సమస్యలకు ఇప్పట్లో ఫుల్‌స్టాప్ పెట్టే అవకాశాలు దరిదాపుగా కనిపించడం లేదు. సర్వేనెంబ్ మిస్ అయిందని, విస్తీర్ణం తక్కువ నమోదు అయిందని, దరఖాస్తు చేసుకుంటే ఆర్ఎస్ఆర్‌లో విస్తీర్ణంలో వ్యత్యాసం ఉందని అనేక దరఖాస్తులను అధికారులు రిజెక్టు చేస్తూనే ఉన్నారు. గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకొని పెండింగ్ ముటేషన్ అమలు ధరణిలో దరఖాస్తు చేసుకుంటే సదరు సర్వే నెంబర్‌లో గుంట భూమి ఎక్కువున్న పెండింగ్ ముటేషన్ చేయకుండా అధికారులు తిరస్కరణకు గురి చేస్తుంటే పెండింగ్ ముటేషన్ అమలు కోసం చెల్లించిన రూ.వేలాది కోల్పోవడమే కాకుండా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని పలువురు రైతులు అధికార యంత్రంగా పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు.. పెరిగిన ఆర్ఎస్ఆర్ సరి చేయాలంటే ఒకే సర్వే నెంబర్‌లో విస్తీర్ణం ఎలా పెరిగిందన్న అంశాన్ని పరిశోధన చేయడానికి కనీసం 60 ఏళ్ల రికార్డులను పరిశీలించాలి. అబ్ స్టాక్ వేయాలి. ఏ సంవత్సరం తేడా వచ్చింది, ఎందుకు వచ్చింది, తప్పు ఎలా జరిగింది, ఎవరు చేశారు. ఇలాం అనేక సహేతుక మైన కారణాలు అన్నింటిని అన్వేషించాల్సి ఉంది. అప్పటివరకు ఆర్ఎస్ఆర్ తేడాను సరవించే అవకాశం లేదు. ఒక రైతు మిస్సయిన భూమి విస్తీర్ణాన్ని పెంచాలంటే మరో రైతు ఖాతా నుంచి ఆ మేరకు విస్తీర్ణాన్ని తొలగించాలని సిసిఎల్ అధికారుల మంచి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. తప్పిపోయిన భూ విస్తీర్ణాన్ని తొలగించాలంటే సర్వే నెంబర్‌టలోని విస్తీర్ణానికి సరిపోతే తప్ప తాము ఏమి చేయలేమని రెవెన్యూ శాఖ అధికారులు చేతులెత్తేస్తున్నారు. గత 20 ఏళ్ల కింద తాము కొనుగోలు చేసి అప్పటినుంచి తామే కాస్తూ కబ్జా చేసుకుని జీవనం సాగిస్తుంటే తమ భూములను సరి చేయమని ఎన్నిసార్లు తిరగాలని సంబంధిత అధికారులను నిలదీస్తే పొరపాటున విస్తీర్ణంలో ఎక్కువైన గుంటను తొలగిస్తే తప్ప తాము ఏమీచేయలేమని అధికారులు దాటవేత దోరణి అవలంభిస్తున్నారని బాధిత రైతుల తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా టీఎం 7 కింద పాస్ పుస్తకం అవసరం లేకుండా నాలా కన్వర్షన్, టిఎం 16 కింద ప్రభుత్వం సేకరించిన భూముల్లో సమస్యల పరిష్కారానికి, టిఎం 33 కింద దాట కరెక్షన్ మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణం సరి చేయుట, సర్వే నెంబర్ మిస్సింగ్ వంటి వాటికి వచ్చిన దరఖాస్తులను ఆర్డిఓ మూడు రోజుల్లో పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. టిఎం నాలుగు కింద విరాసత్, అసైన్డ్ భూములతో సహా సరి చేయాల్సిన అధికారాలు తహసిల్దార్‌కు అధికారం ఉంది. టిఎం 14 కింద స్పెషల్ ల్యాండ మ్యాటర్స్, టీఎం 32 కింద ఖాతామేర్జింగ్ కోసం దరఖాస్తులు చేసుకుంటే ఎమ్మార్వో ఏడు రోజుల్లోపు పరిష్కారం చేయాల్సి ఉంది. టీఎం 33 మ్యాడ్యూల్ కింద పాస్ పుస్తకం డాటా కరెక్షన్లో లో పేరు మార్పు, సర్వే నెంబరు మిస్సింగ్‌కు వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ ఏడు రోజుల్లోపు పరిష్కార మార్గం చూపాల్సిందని ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన స్పష్టమైన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుప్పలు తిప్పలుగా తహసిల్దార్ కార్యాలయంలో పేరుకుపోతున్న భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టులో నెలకొన్న అనుచితిని తొలగించి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఏ మేరకు స్పష్టతను ఇస్తారో వేచి చూడాల్సిందే.




**నల్లగొండ అర్బన్, మే 26, ప్రభాతవార్త: జనరల్ ఎలక్షన్‌తో పోలిస్తే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటింగ్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. ఓటు వేసేటప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అది చెల్లకుండా పోయే అవకాశం ఉంది. ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరులో 52 మంది పోటీలో ఉండటంతో బ్యాలెట్ పేపర్ న్యూస్పేపర్ సైజ్లో ఉండనుంది. దీంతో మనం ఓటు వేయాలనుకున్న క్యాండిడేట్ పేరు ఎక్కడుందో వెతుక్కోవడం, ప్రాధాన్యతా క్రమంలో ఇద్దరు ముగ్గురికి నంబరింగ్ ఇవ్వడం, ఓటు వేశాక సరైన పద్ధతిలో మలవడం జాగ్రత్తగా చేయాలి. అసలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎలా వేయాలో సవివరంగా తెలుసుకుందాం.**

తెలంగాణలో ఎన్నికల జాతర ఇంకా కొనసాగుతూనే ఉంది. మొన్నే లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ముగియగా...జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. మే 27న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. మూడు ఉమ్మడి జిల్లాల్లో కలిపి మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి మూడు జిల్లాలలో 605 పోలింగ్ స్టేషన్లో పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయితే ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మిగతా ఎన్నికలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. ఓటర్ల ఎంపిక, పోలింగ్ విధానంతో పాటు ఓట్లు వేసే పద్ధతి కూడా విభిన్నంగా ఉంటుంది. పోలింగ్ రోజున ఓటు వేయటం ఓటర్లకు పెద్ద టాస్క్ పోలింగ్ బూతులోకి వెళ్లగానే అధికారి మనకు ఓ బ్యాలెట్ పేపర్, పెన్ను ఇస్తారు. ఆ పెన్నుతో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. సొంతంగా తీసుకెళ్లిన పెన్నుతోనో, స్కెచ్‌తోనే వేస్తానంటే కుదరదు. అలా వేసినా ఆ ఓటు చెల్లకుండా పోతుంది. ఇక పదుల సంఖ్యలో ఉండే అభ్యర్థుల పేర్లతో న్యూస్ పేపర్‌ను తపించేలా బ్యాలెట్ పేపర్ ఉంటుంది. అందులో కేవలం అభ్యర్థుల పేర్లు ఉండగా ఆ పేర్లకు ముందు ఓ బాక్స్ ముద్రించి ఉంటుంది అయితే సార్వత్రిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరో ఒక్క అభ్యర్థికి మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. ఒకరి కంటే ఎక్కువ మందికి ఓటెస్తే అది కాస్త చెల్లకుండా పోతుంది. కానీ ఇక్కడ మాత్రం వాటికి పూర్తి భిన్నం ఒక ఓటరు ఎంత మందికైనా ఓటు వేసుకోవచ్చు కానీ అది ప్రాధాన్యత క్రమంలోనే వేయాల్సి ఉంటుంది.

### ఓటింగ్ విధానం...

ఓటు వేయడానికి ఓటరు స్లిప్ ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా ఒక ఓటరు గుర్తింపు పత్రం వెంట తీసుకువెళ్లాలి. పోలింగ్ అధికారి బ్యాలెట్ పేపర్, పెన్ను ఇస్తారు. వాటినే ఉపయోగించాలి. బ్యాలెట్ పత్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల పేరు, పార్టీ, పక్కన బాక్స్ ఉంటాయి. ఎన్నికల బరిలో ఎంతమంది ఉంటే అంతమంది పేర్లు ఉంటాయి. పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నుతో 1,2,3,4 ఇలా ప్రాధాఆన్య క్రమంలో కేటాయించాలి. ఫస్ట్ ప్రయారిటీ ఓటు వేసి, ఇతర క్యాండిడేట్లకు ప్రాధాన్యత ఓటు వేయకున్నా ఏం కాదు. ఒకటి రెండు ప్రయారిటీలు ఇచ్చి మూడోది ఇవ్వకున్నా పర్వాలేదు. ఎన్ని ప్రయారిటీ ఓట్లు వేసినా నంబరింగ్ మాత్రం వరుసగా ఉండాలి 1,2 ప్రయారిటీలు ఇచ్చి మూడోది ఇవ్వకుండా 4 ప్రయారిటీ ఇసేతన రెండో ప్రయారిటీ ఓటు వరకే కౌంట్ అవుతుంది. ఆ తర్వాత దాన్ని పక్కన పెడతారు. రోమన్ అంకెలు కానీ, ఒకటి, రెండు అని తెలుగులోనో వన్, టూ, త్రీ అని ఇంగ్లీషులోనో ఇవన్నీ కాదని టిక్ (రైట్ మార్క్) పెట్టటమో చేస్తే ఆ ఓటు కూడా చెల్లదు. ఒక ఓటరు ఒక్కరికే ఓటు వేయవచ్చు లేదా కొంత మందికి లేదా అందికీ ఓటు వేయవచ్చు అది మన ఇష్టం ప్రాధాన్య క్రమాన్ని మాత్రం తప్పవద్దు. ఎన్నికల అధికారి సూచించిన దాని ప్రకారమే బ్యాలెట్ పేపర్ను జాగ్రత్తగా మడత పెట్టి బాక్సులో వేయాలి. ఫస్ట్ ప్రయారిటీ ఓటు (1) వేయకుంటే ఆ ఓటును రిజెక్ట్ చేస్తారు. 1 అంకె వేయకుండా 2,3,4 వేస్తే ఆ ఓటు చెల్లదు. ఒక క్యాండిడెట్కు ఇచ్చిన నంబర్ మరో క్యాండిడెట్కు ఇవ్వోద్దు. ఒకే నంబర్ ఇద్దరు, ముగ్గరికి వేస్తే ఆ ఓటు చెల్లదు. బాక్స్ కేవలం నంబర్ మాత్రమే వేయాలి. టిక్, రౌండప్, సంతకం, వేలి ముద్ర ఇంటూ మార్క్, పేర్లు, గీతలు, చుక్కలు రాయొద్దు, అంకెను అక్షరాల్లో రాయొద్దు. బ్యాలెట్పై ఏమైనా రాసినట్లు గుర్తిస్తే ఓటును రిజెక్ట్ చేస్తారు. ఒక ఓటు వేసేందుకు వెళ్లినప్పుడు ఓటరు తన వెంట ఓటర్ ఐటీ కార్డు లేదా. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫోటోతో కూడిన సర్వీస్ ఐడెంటిటీ కార్డ్, పాన్ కార్డు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,ఎంపీలకు జరీచేసిన అదికార గుర్తింపు పత్రం, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లకు సంబంధిత విద్యా సంస్థలు జారీచేసిన గుర్తింపు కార్డు, యూనివర్సిటీలు జారీ చేసిన డిగ్రీ, డిప్లొమా ఒరిజనల్ సర్టిఫికేట్లు, దివ్యాంగులకు జారీచేసిన అధికారిక గుర్తింపు కార్డు ఇలా ఏదో ఒకటి తీసుకెళ్లి బూతులో ఉన్న పోలింగ్ ఆఫీసర్‌కు చూపించాల్సి ఉంటుంది.

### కౌటింగ్ ఇలా...

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ పెద్ద ప్రహసనం, రెండు, మూడు రోజులు కౌంటింగ్ జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. కౌంటింగ్‌కు ఏజెంట్‌కు వెళ్లాలంటేనే కనీసం రెండు రోజులు గుడుపుతామనే భావన ఉంటుంది. మొత్తం పోలైన ఓట్లలో మొదటి ప్రాధాన్యత ఓట్లు 50 శాతం వచ్చిన వారిని గెలిచినట్లు ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో రెండో ప్రాధాన్యత ఓటు లెక్కింపు చేపడతారు ఉదాహరణకు లక్ష ఓట్లు పోలైతే 50 వేల ఒకటి తొలి ప్రాధాన్యత ఓట్లు ఎవరికొస్తాయో వారే గెలిచినట్లు ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు ఏ అనే అభ్యర్థికి 10 వేల ఓట్లు వచ్చాయనుకోండి. పోలైన ఓట్లలో 50 శాతం మొదటి ప్రాధాన్యత ఓట్లు ఎవరికీ రాలేదు. కాబట్టి వీరిలో ఎవరినీ విజేతగా ప్రకటించరు. ఇప్పుడు రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారు. ఇంకా ఎక్కువ మంది అభ్యర్థులు బరిలో ఉంటే అతి తక్కువగా వచ్చిన వారిని ఎలిమినేట్ చేస్తారు. అతి తక్కువగా ఓట్లు పోలైన సీఅనే అభ్యర్థిని ఎలిమినేట్ చేసి, అతని ఓట్లలో రెండో ప్రాధాన్యత ఎవరికిచ్చారనే అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రెండో ప్రాధాన్యంలో ఏ అనే అభ్యర్థికి 2 వేలు ఓట్లు, బీ అనే అభ్యర్థికి 18 వేలు ఓట్లు వచ్చాయనుకోండి. మొత్తం ఏ అనే అభ్యరినథఖి 46,000+2,000 = 48,000 ఓట్లు, బీ అనే అభ్యర్థికి 34,000+18,000 = 52,000 ఓట్లు వచ్చినట్టు లెక్క దీంతో బీ అనే అభ్యర్థి గెలిచినట్లు ప్రకటిస్తారు. గెలుపులో రెండో, మూడో ప్రాధాన్యత ఓట్లు కూడా కీలకంగా ఉంటాయి.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎమ్మెల్సీ ఎన్నికలలో మైక్రో అబ్జర్వ్ పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తూ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హేగ్డే, అదనపు కలెక్టర్లు, సిహెచ్ ప్రియాంక, బిఎస్ లతతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వ్ పాత్ర కీలకమైనదని వీరు జనరల్ అబ్జర్వర్ పర్యవేక్షణలో ఉంటూ పోలింగ్ ప్రక్రియను సూక్ష్మంగా పరిశీలిస్తూ పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు, ప్రొసీడింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలక్షన్ సజావుగా నిర్వహించాలన్నారు. 11 అంశాలతో కూడిన చెక్ లిస్టును పోలింగ్ నిర్వహించే ముందుగా జంబో బ్యాలెట్ బాక్సులను ఖాళీగా ఉందని ఏజెంట్లకు చూపించాలని, అలాగే పోలింగ్ ముగిసిన తర్వాత సీల్ చేయడం దానిపై ఏజెంట్లతో సంతకాలు తీసుకోవడం కూడా కీలకమైన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెలీసన ఉప ఎన్నికలలో ప్రతి పోలింగ్ స్టేషన్కు ఒక మైక్రోబ్ జార్వర్, ప్రతి స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నంత వరకు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఒక పోలీసు అధికారులు నియమించడం జరిగిందని, ఎలాంటి సమస్య తలెత్తిన వారికి తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్దనే ఉండాలని ఎస్పీ సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్ట పర్యవేక్షణకు జిల్లాలో 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు 144 సెక్షన్ విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు మాస్టర్ ట్రైని రమేష్, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వాసి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం



**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**

అమెరికా ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ(న్యూయార్క్) అధ్వర్యంలో మీడియా, కమ్యూనికేషన్ రంగాల్లో కృషి చేసిన జరల్నిస్ట్,రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ పూర్వ ప్రజా సంబంధాల అధికారి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ అవార్డు హైద్రాబాద్ తాజ్ డక్కన్ హోటల్లో జరిగిన యూనివర్సిటీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలశాఖమంత్రి శ్రీధర్‌బాబు అందజేశారు. మధు గతంలో జర్నలిస్ట్‌గా, అకాశవాణిలో సహాయ కార్యక్రమాల నిర్వాహకుడిగా, హైద్రాబాద్‌దూరదర్శన్‌లో న్యూస్ రీడర్‌గా, ఫిల్మ్‌సెన్సార్‌బోర్డు సభ్యునిగా, ఎఫ్‌డిసిలో స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేశారు. గతంలో ప్రజాసంబంధాలపైరెండు పుస్తకాలను రచించారు. ప్రస్తుతం వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ స౼్యడిగా, భారత ప్రజా సం బంధాల సొసైటీ జాతీ యస౼భ్యునిగా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మిస్ అసియా ఇంటర్నేషనల్ రష్మిఠాకూర్, యూ నివర్సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని మించిన అనందం మరొకటి లేదు

**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**



అన్నదానాన్ని మించిన అనందం మరొకటి లేదని లైన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ప్రోగ్రాం చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ అన్నారు.అదివారం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో అల్పాహార విందును ప్రారంభించి అయన మాట్లాడుతూ ఈ హాస్పిటల్‌లో అల్పాహార విందు కార్యక్రమం చేపట్టి 568 రోజులు అవుతుందన్నారు. క్లబ్‌లో సభ్యులు పుట్టిన, వివాహ దినోత్సవ రోజులు జరుపుకునేసభ్యులు దాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెయిన్‌క్లబ్ ద్వారా లయన్ మోప ాన్‌రావు-ప్రమీల 41 పెళ్లి రోజు సందర్భంగా ఈ అల్పాహార కార్యక్రమాన్ని

# నేటి పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది



**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త**

ఈనెల 27న జరిగే ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారు. స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 12 మంది పోలింగ్ సిబ్బంది, 15 మంది పోలీస్ సిబ ్బందిని నియమించారు. ఎన్నికల సందర్భంగా 144వ సెక్షన్ అమలు చేస్తున్నారు. 488 పోలింగ్ కేంద్రంలో 760, 489 పోలింగ్ కేం ద్రంలో 775, 490 పోలిం గ్‌కం ద్రంలో755మందిఓటు హక్కువిని యోగించుకోనున్నా రు.అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెక్టోరియల్ అధికారి శ్రీదేవి, డిప్యూటి తహసిల్దార్ మౌనిక, ఆర్ఐ నర్సయ్య, బిఎల్‌వో బెల్లంకొండసరిత తదితరులు పోలింగ్ సామాగ్రిని తీసుకొని భద్రపరిచి కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకుసర్వంసిద్ధం

**- నేడు ఓటు వేయనున్న 13,160 మంది పట్టభద్రులు**

**- నియోజకవర్గంలో ఓటు వేసేందుకు 9 పోలింగ్ కేంద్రాలు, 18 పోలింగ్ బూత్‌లు**

**హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త**

ఉమ ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమె ్మల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నియోజకవర్గవ్యాప్తంగా 13,160 మంది పట్టభద్రులు ఈ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎని ్నకలో భాగంగా ఓటు హక్కును వినియోగి ంచుకోనున్నారు. ఇందుకోసం 7 మండలాల్లో 18 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసిన ట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి, ఆర్డీవో వి.శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎన్నిక కోసం నియోజకవర్గంలోని నేరేడుచర్లలో జిల్లా పరిషత్ పోలింగ్ కేంద్రంలో 3 బూత్‌లను, పాలకీడులో జడ్పీహెచ్ఎస్ పాఠశాల పోలింగ్‌కేంద్రంలో 1 బూత్‌ను, గరిడేపల్లిలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో 3 పోలింగ్ బూత్‌లను, మఠంపల్లిలో వివేకవర్ధిని పాఠశాల పోలింగ్ కేంద్రంలో 2 పోలింగ్ బూత్‌లు, మేళ్లచెరువు జడ్పీహెచ్ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో 1 పోలింగ్ బూత్‌ను, చింత లపాలెంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో 1 పోలింగ్ బూత్‌ను, హుజూర్‌నగర్ పట్టణంలో 3 పోలింగ్ కేంద్రాలైన ఎన్ఎస్పీ క్యాంప్ జిల్లా పరిషత్

పాఠశాల పోలింగ్ కేంద్రంలో 2 పోలింగ్ బూత్‌లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేం ద్రంలో 3 పోలింగ్ బూత్‌లు, వివిఎం పాఠశాల పోలింగ్ కేంద్రంలో 2 పోలింగ్ బూత్‌లు ఎన్నికల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 13,160 మంది పట్టభద్రులలో పురుషులు 8,975 మంది, 4,185 మంది స్త్రీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఈ ఎన్నికలో బ్యాలెట్ పేపర్‌ను వినియోగించడం జరుగుతుందని ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి 1, 2, 3 ...గా తమ ప్రాదాన్యత ఓటును వేయాల్సి ఉంటుందని తెలిపారు. బిఎల్ వోల ద్వారా ఇప్పటికే పట్టభద్రులకు పోలింగ్ స్లిప్‌లు అందజేసినట్లు తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీలు సహకరించాలని కోరారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త**



వేములపల్లి మండలం సల్కునూర్ శ్రీవిద్యానికేతన్ 1997-98 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులసమ్మేళనం అదివారం ఘనంగా ని ర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవిగ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంతా ఒక్క చోట చేరి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు.తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం తమ చిన్ననాటిమిత్రుల యోగ క్షేమాలు తెలుసుకొని ప్రస్తుతం తమ హోదాలను ఒకరికొకరు తెలుసుకున్నారు. మిర్యాలగూడ మండల సమాచారహక్కు వికాస సమితి మండల అధ్యక్షులు ఎంఎ కలీమ్ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలోవీరమళ్ల శ్రీధర్‌గౌడ్, ఎంఎ కరీం, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త**



నేరేడుచర్లలో ఆదివారం విద్యానగర్ యూత్ ఆధ్వర్యంలో సందినేని సురేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, ఇంజమూరు శ్రీకాంత్, కరీముల్లా, తాళ్ల సురేష్‌రెడ్డి, శంకరాచారి, పాల్వాయి కృష్ణమూర్తి, కట్ట గణేష్‌రెడ్డి, చింతమల్ల సైదులు, పాండునాయక్, గుగులోతు సైదానాయక్, పొన్నం సుఖేందర్‌గౌడ్,పొన్నం నగేష్, కోటేశ్వరరావు, పోటీల నిర్వాహకులు చిలకరాజు దుర్గాప్రసాద్, రవి, సతీష్, అఖిల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త**

2024-25 విద్యా సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని



అఖిల భారత యువజన సమాఖ్య సూర్యపేట జిల్లా అద్యక్షులు చిలకరాజు శ్రీను ఆదివారం కోరారు. జిల్లావా ్యప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో తాండవిస ్తున్నాయని,మూత్రశాలలు, మరుగుదొడ్లు, కలుషిత నీటితో విద్యార్థులు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉందన్నారు. బాలికల మరుగుదొడ్లకు సరైన సదుపాయాలు లేవన్నారు. పాఠశాలలో నీటి సమస్య ప్రదాన సమస ్యగా ఉందని, తరగతి గదులలో అనేక బెంచీలు విరిగి పోయాయని, తరగతి గదులకు ఎలాంటి భద్రతా లేకుండా పోయాయన్నారు. రా ష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్నందున సెలవులు పూర్తయ్యే లోపు మరమ్మతులు పూర్తి చేసి 2024 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు.

# దేవుడి భూములకే శఠగోపం

**-పరాధీనంల పాలవుతున్న ఆలయాల భూములు -వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం**
**-చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం -రియల్టార్‌ల గుప్పిట్లోకి వెళ్తున్న ప్రభుత్వ భూములు**

భువనగిరి, ప్రభాతవార్త : ధూప, దీప, నైవేద్యం ఆలయ పరిరక్షణకు దాతలు వితరణ చేసిన భూములను పరిరక్షించడంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో ఆలయ భూములు



దర్జాగా అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజుల సొమ్ము రాళ్ళ పాలు ... దేవుడి సొమ్ము దేశదిమ్మరుల పాలు అన్న చందంగా మారింది. దేవుడు సొమ్మే కదా అని తేరగా కొంతమంది దర్జాగా కబ్జాలకు పాల్పడుతుండడంతో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గల దేవాదాయ శాఖ పరిధిలో జనగామ, యాదాద్రి, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు కొనసాగుతున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఈ జిల్లాల పరిధిలో ఆలయాల పేరిట సుమారుగా 18,428 ఎకరాలు ఉన్నట్లు తెలుస్తుంది.

జనగామ జిల్లాలో 2,380 ఎకరాలు, యాదాద్రి జిల్లాలో 2570, సూర్యాపేట జిల్లాలో 7461, నల్గొండ జిల్లాలో 6061 ఎకరాల దేవాదాయ శాఖ భూములు ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారుల రికార్డుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలో గల దేవాదాయ శాఖ పరిధిలో గల జనగామ జిల్లాలో 302, యాదాద్రి జిల్లాలో 317, సూర్యాపేట జిల్లాలో 432, నల్గొండ జిల్లాలో 844



ఆలయాలు ఉండగా ... వాటిలో ధూప, దీప నైవేద్యం చేయడానికి సుమారుగా 933 మంది అర్చకులు విధులు నిర్వహిస్తున్నారు. సుమారుగా 650 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పేరిట పాటిమట్ల, దాచారం, ఉప్పలంచె, మణిమద్దె, మానాయికుంట గ్రామంలో సుమారుగా 62 ఎకరాల భూములు ఉన్నట్లు తెలిసింది. మోత్కూరు మండలంలోని గుజులాపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 7.17 ఎకరాల తరి, 30.08 ఎకరాల కుష్కి, ఇదే గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయం పేరిట 13 కుంటల తరి, 58.03 ఎకరాల కుష్కి భూములు ఉన్నాయి. ముషిపట్ల గ్రామంలో ఈ దేవాలయంకు సంబంధించిన భూములు భారీగా అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గట్టుసింగారం గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 30 కుంటల తరి, 14.30 ఎకరాల కుష్కితో పాటు శివమహాదేవర స్వామి ఆలయం పేరిట 14.02 ఎకరాల భూములు దేవాలయాల పేరు మీద కలవు. మోత్కూరు మండలంలోని పాడిచేరు గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం పేరిట 6.35 ఎకరాల తరి, 13.07 ఎకరాల కుష్కి భూములు కలవు. బీబీనగర్ మండలంలో మహాదేవపురం గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 98,99,113



సర్వే నెంబర్‌లో గల సుమారు 10 ఎకరాల భూమి ఒక భూస్వామి చేతిలో కబ్జాకు గురైందన్న ఆరోపణలు ఉన్నాయి. చౌటుప్పల్ మండలంలో చీపల్‌పహాడ్ గ్రామంలోని శ్రీరంగనాథస్వామి దేవాలయానికి 7 ఎకరాల 38 కుంటల భూమి, దేవులమ్మనాగారంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం పేరిట 20.14 ఎకరాల భూమి, దండు మల్కాపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం పేరిట ఉన్న 11 ఎకరాల భూమి దేవాలయం పేరు మీద కాకుండా అర్చకుని పేరు మీద పట్టాదారు పాస్‌పుస్తకం జారీ కావడంతో సదరు పాస్‌పుస్తకాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎండోమెంట్ అధికారులు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. లింగోలిగూడెంలో శివమహాదేవిస్వామి ఆలయానికి 11.18 ఎకరాలు, లింగోట గ్రామంలో గల ఓంకారేశ్వర స్వామి ఆలయం పేరిట 29.05 ఎకరాలు, తంగెడపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పేరిట 3.02 ఎకరాల భూములు కలవు. రాజాపేట మండలంలో 23 దేవాలయాలు ఉండగా 112 ఎకరాల భూములు ఉండగా ఇందులో పాముకుంటలో వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చెందిన 16 ఎకరాల భూమి కొంతమంది ఏకంగా కబ్జా చేయడమే కాకుండా సమాధులు నిర్మించినట్లు సమాచారం. అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామంలో 18 ఎకరాల 15 కుంటలు, వెల్దేవి గ్రామంలో 14.26 ఎకరాలు, జానకిపురం గ్రామంలో 29.39 ఎకరాల భూములు కలవు. ఇదిలా ఉండగా గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామంలో పురాతనమైన రాజన్నగుడి ఆనవాళ్ళు లేకుండా కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆలయాలనే ధ్వంసం చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పురాతనమైన దేవాదాయ శాఖకు సంబంధించిన విగ్రహాలను కావాడాల్సిన ఆ శాఖ అధికారులు నీటి వరకు వస్తాకొండూర్ గ్రామం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని ఆ గ్రామస్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. దీనికి తోడు గుండాల మండలంలోని మాసానపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం పేరిట, 7 ఎకరాల 16 కుంటలు, సుద్దాల గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పేరిట 43.29



ఎకరాలు, ఇదే గ్రామంలో శివాలయం పేరిట 4.22 ఎకరాలు, ఆంజనేయస్వామి ఆలయం పేరిట 5.01 కుంటల భూములు కలవు. బ్రాహ్మణపల్లి గ్రామంలో శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల పేరిట 28.31 ఎకరాల భూములు కలవు. సీతారాంపురం గ్రామంలో శివాలయం పేరిట 32 కుంటలు, అనంతారం గ్రామంలో శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 4 ఎకరాలు 27 కుంటల భూములు కలవు. ఇదిలా ఉండగా ... దేవాదాయ శాఖ భూములు రోజు రోజుకు రియల్టర్‌ల గుప్పిట్లోకి వెళ్తున్నాయన్న ఆరోపణలతో పాటు ఆలయాల భూములకు సమీపంలో గల కొంతమంది వ్యక్తులు దర్జాగా అన్యాక్రాంతం చేసుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 88,672 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా, అందులో రైతుల సౌలభ్యం 32,466 ఎకరాల భూములను అసైన్డ్ చేశారు. ఇందులో



సుమారుగా 5,342 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి.

**దేవాలయ శాఖ భూములను అన్యాక్రాంతం చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉపేక్షించం**
**ఎండోమెంట్ కమీషనర్ కే.మధన్‌మహేంద్రకుమార్**

దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే ఆలయాల భూములను అన్యాక్రాంతం చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ కే.మదర్ మహేంద్రకుమార్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయ శాఖ పరిధిలో గల జనగామ, యాదాద్రి, భువనగిరి, సూర్యాపేట జిల్లాల పరిధిలోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూములకు వద్ద సంబంధించిన దేవాలయాల పేరిట బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ భూములను కాపాడేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

## అరుణోదయ సాంస్కృతిక తరగతులు విజయవంతం చేయండి

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త26:



పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 29 నుంచి జిల్లా స్థాయి అరుణోదయ సాంస్కృతి తరగతలను నిర్వహిస్తున్నట్లు అసంఘం జిల్లా కార్యదర్శిర్శి నిమ్మల రాంబాబు,జిల్లా అధ్యక్షుడు బుర్ర రాఘవులు తెలిపారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ,ప్రస్తుత ఆరునోదయ సంఘం పరిస్థితి భవిష్యత్తు ప్రణాళిక పైన రంగారెడ్డి,జయరాజు, యశ్వల్,లింగాల వెంకన్న,భాస్కర్ తదితరులు ఈ తరగతులు నిర్వహించన్నుట్లు తెలిపారు.ఈ తరగతులకు అధికసంఖ్యంలో ఆరుణోదయ కళాకారులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్‌బూత్‌లను పరిశీలించి పోలీసులు

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త26:



ఖమ్మం,వరంగల్ నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు డీఎస్‌సీ చంద్రభాను తెలిపారు.ఆదివారం పోలింగ్‌కేంద్రాలను తనిఖీ చేశారు.పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టణంలోని జేకే సింగరేణి హైస్కూల్,గర్ల్స్ హైస్కూల్ నందు మొత్తం ఐదుపోలింగ్ బూతులు ఉన్నట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగే పార్టీలు సంబంధిత నాయకులు పనిచేయాలన్నారు.ఆయన వెంట సీఐ కరుణాకర్,సిబ్బంది ఉన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త26:



మండలంలోని పోచారం పంచాయతీలో ఆర్ఎంపీ వైద్యుడు అఖిల్ నేతృత్వంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిబిరానికి చుట్టపక్కల గ్రామస్తులుఅధిక సంఖ్యలో పాల్గొని వైద్యపరిక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగ ప్రజలకు అనేక వైద్య సంబంధమైన సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం,హైద్రాబాద్‌లకు చెందిన వైద్యులు సుబుర్,షాహిరోజ్,మహమ్మద్,షోయబ్‌ఖాన్,శ్రావణ్‌రెడ్డి తదత రులు పాల్గొన్నారు.వైద్యపరీక్షలు చేయించుకన్న వారికి ఉచితంగా మందులు ఇచ్చారు.

## దాడికి పాల్పడిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు

పాల్వంచ క్రైం, మే 26 - ప్రభాతవార్త: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి వెళ్లే సమయంలో జరిగిన ఘర్షణలో లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీకాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతా రమేష్, కొంపెల్లి వీరయ్యలపై దాడి చేసి కొట్టారు. బీజేపీకి చెందిన రౌడీలు పధకం ప్రకారం దాడికి పాల్పడ్డారు. అదే ప్రాంతానికి సదరు బీజేపీ నేత తన మాట వినని ఎస్సీ,ఎస్టీలపై ఇలానేదాడులకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. తీవ్ర గాయాలతో కిన్నెరసాని పోలీసులను బాధితుడు రమేష్ ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరిన ఆంజనేయస్వామి మాలధారులు



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన 40 మంది ఆంజనేయ స్వాములు ఆదివారం ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. 21 రోజులపాటు కఠిన దీక్షలో ఉండి స్వామివారి దర్శనార్థం గ్రామంలో పడిపూజను నిర్వహించి ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్, ఆంజనేయ స్వాములు మైసయ్య, జహంగీర్, విటల్, సాయి, బాలరాజు, నరేష్, భాను, బొత్త నవీన్, పిట్టల నవీన్, కుమ్మం సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయిపల్లి గ్రామంలో పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మార్కండేయ చేనేత సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నల్ల శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా బుజ్జ రాజమల్లయ్య, ఎర్రగుంట్ల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెండెం బాల నర్సయ్య, సహాయ కార్యదర్శిలు ఎర్రగుంట్ల గణేష్, చిలుక నాగార్జున, కోశాధికారిగా గుజ్జ లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గుజ్జ రాజయ్య, ఎర్రగుంట తిరుమలేష్, చింతకింది సంతోష్ కుమార్, ఎర్రగుంట్ల బాలకృష్ణ, గుజ్జ నరేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి తన వంతు సమాయ సహాకారాలు అందించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణంలోని పాలక ఎస్టేట్‌లో 2002-2003కు చెందిన విజ్ఞాన భారతి హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినీ ఒకరు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, మంచాల సృజన్, మట్ట మధు, జిల్లా రమేష్, బాలకృష్ణ, అనిల్, ముచ్చల మనోజ్ కుమార్ యాదవ్, పూజిత, షాలిని, సుధా, సంధ్య, సరిత, మయూరి, అలక్య, అనిత, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1998-1999 బ్యాచ్ ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రఘునాథపురంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు అందరూ 25 సంవత్సరాల తర్వాత కలయిక విద్యార్థి దశలలోని మధురమైన జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్య నేర్పిన గురువులందరికీ ఆత్మీయ సత్కారం చేసి మరోసారి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సామూహికంగా భోజనాలు చేసి ఒకే కుటుంబ సభ్యులలాగా సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. కన్న తల్లిదండ్రులు విద్యనే గురువులు పాఠశాల జీవితంలో మర్చిపోలేనివని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ఉన్నతమైన స్థాయిలో ఎదిగిన విద్యార్థులను చూసుకొని ఎంతో గౌరవంగా సంతోషించారు. ఈ సందర్భంగా మృతి చెందిన గురువులకు మొదటగా సంతాపం తెలిపారు. వారికి నివాళులు అర్పించారు. పాల్గొన్న గురువులకు మొదటగా ఘన స్వాగతం పలుకుతూ వేదికపైకి ఆహ్వానించారు.

# బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



బెల్లి లలితక్క ఆశయ సాధనకు కృషి చేస్తామని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాటనే జీవితంగా మలుచుకొని, చివరి శ్వాస వరకు, స్వరాష్ట్రం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం, ఉద్యమించిన వీర వనిత, నిరుపేద కుటుంబంలో పుట్టి పొట్టకూటికోసం పత్తి మిల్లులో పనిచేసి, అక్కడ కార్మికుల హక్కుల కోసం సిఐటియులో చేరి కార్మిక హక్కులను సాధించింది, ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న ప్రజలను తన పాట ద్వారా చైతన్యపరిచి, 1996లో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, బాలు యాదవ్, రాజు, ఐలేష్, నరసింహ యాదవ్, కనకరాజు, ప్రవీన్, బాలరాజు, జీవన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో చేర్పించి ఆర్థిక సాయం చేసిన గౌటి లక్ష్మణ్

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేటలో మృతుల కుటుంబాలకు సాయం చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న గౌటే ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ ఆదివారం తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించి ఆర్థిక సాయం అందించారు. రాజాపేట మండల కేంద్రానికి చెందిన దొంతి మహేష్ అనుకోకుండా బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో అతన్ని గౌటె ఫౌండేషన్ సభ్యులందరూ తీసుకపోయి ఆర్‌విఎం హాస్పిటల్‌లో చేర్పించారు. అంతేకాకుండా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి మానసిక ధైర్యాన్ని కుటుంబాన్ని నిలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్, సున్నం బట్టి రాజు, కూతురు లింగం, రాజు గౌటే కృష్ణ, కూతురు వినయ్, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు గౌటె లక్ష్మణ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.






# యాదగిరీషుని సేవలో ఆధార్ సిన్హా

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమలు, ఫిషరీష్ శాఖ స్పెషల్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ తెలంగాణ ఆధార్ సిన్హా ఐఏఎస్ 20 సంవత్సరాల తరువాత లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. మంచి ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషం కలిగింది అన్నారు. యాదాద్రి దేవాలయం చాలా బాగుందని, మంచి సౌకర్యాలు ఉన్నాయని అన్నారు.. వీరి వెంట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం, డీడీ డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా ఫిషరీష్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారామ్, డాక్టర్ శివరామకృష్ణ, శ్రీనివాస్, విజయడైరీ మేనేజర్ మహేష్, రాజు, సురేష్, వెంకటేష్, సతీష్, కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల కాలంలో వనం వెంకట్ నర్సు అనారోగ్యంతో మరణించగా ఆదివారం కుటుంబానికి రేగు సిద్ధులు 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోమల బాల పోచయ్య, సిరి పంగ మహేష్, గజ్జల రాజు, వనం నందు, జి.నర్సింలు, పెంట సత్యం, రచ్చ కేశవులు, భాస్కర్, ఆనందం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రేగు సిద్ధులను అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.

# తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క

**రాజాపేట ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ గాన కోకిల.. బెల్లి లలితక్క 25వ వర్ధంతి సందర్భంగా ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ ఆదివారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాటనే తన జీవితంగా మలుసుకొని చివరి శ్వాస వరకు, తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎన్‌హెచ్ఆర్‌సి, జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు సగ్గు లక్ష్మణ్, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో విలువలు పెంచేందుకు పూర్వ విద్యార్థులు కృషి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త*




సమాజంలో విలువలు పెంచేందుకు పూర్వ విదా ్యర్థులు కృషి చేయాలని చైతన్య పాఠశాల చైర ్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణ ంలోని చైతన్య పాఠశాలలో 2002-2003 బ్యాచ్‌లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం స్థానిక స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు నాడు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను విద్యార్థులు శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి తమ ఆత్మీయతను వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల క్రమశిక్షణ, విజయాలను అడిగి ప్రశ ంసించారు. భవిష్యత్‌లో విద్యార్థులందరు మరిన్ని ఉన్నత విజయాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠశాలలో చదివిన నాటి జ్ఞాపకాలను, అ నుభవాలను నెమరువేసుకొని వారితో సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని పూర్వ విద్యార్థులు ఆట పాటలతో సంతోషంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రామలింగాచారి, అమీరుద్దీన్, జనార్దన్‌రెడ్డి, తిరుపతయ్య, శ్రీను, సోమయ్య, వెంకన్న, మాధవి,రాజేశ్వరి, పద్మావతి, ప్రమీల, పిల్లలమర్రి శ్రీనివాసరావు, విద్యార్థులు బెల్లంకొండ కుమార్, బాల కృష్ణ, రాజేష్, గోపి, జానీ, షబ్బీర్, రమేష్, హైమ, నర్మదతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పులిచింతల వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలతో సిపిఎం పార్టీ ఎదుగుదలకు పాటుపడిన దివంగత కామ్రేడ్ పులిచింతల వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పులిచింతల వెంకటరెడ్డి మొదటివర్ధంతిని నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారపు పాండు మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా, రైతు సంఘం బాధ ్యడిగా పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేశారని కొనియాడారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీలో చీలికల సమయంలో పార్టీని కాపాడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన జీవితం ఎందరికో ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో పులిచింతల లక్ష్మి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిలా ్ల ఉపాధ్యక్షులుశీలం శ్రీను, పాశం వెంకటనారాయణ, తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య, పాశం వీరబాబు, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, సాంబయ్య, వెంకటరెడ్డి, ఎల్లంశెట్టి వీరస్వామి, బండి గోపి, వెంకటి, ఇందిరాల నర్స య్య, ఇందిరాల శ్రీను పాల్గొన్నారు.

# బెల్లి లలితక్క అమరత్వాన్ని పాలకులు గుర్తించాలి

### బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

*రాజాపేట ప్రభాతవార్త:*



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటను ఆయుధంగా మలుచుకొని సీమాంధ్ర పాలకులు సాగించిన దాష్టికాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ గానం చేసిన తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క అంటూ 25వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ప్రజల పక్షాన గొంతెత్తి నినదించిన వీర వనిత బెల్లి లలిత త్యాగం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఆమె త్యాగాన్ని పాలక పక్షాలు విస్మరిస్తే సహించేది లేదన్నారు. తెలంగాణ సమాజం ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు గవ్వల సిద్దేశ్వర్, రావుల బాలరాజు, జూకంటి బాలస్వామి, బొడ్డు భాస్కర్, వస్పరి సుధాకర్, వెంకటయ్య, వెంకటేష్, సామల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద బెల్లి లలిత కుమారుడు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు, గానకోకిల బెల్లి లలిత తెలంగాణ ఉద్యమంలో గద్దర్, గాదె ఇన్నయ్య తదిరత ప్రముఖులతో పాటు పాల్గొని తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఉద్యమం వైపు నడిపించడంలో కీలక భూమిక పోషించడం మన తెలంగాణ ప్రజలకు గర్వకారణం అని, ఇలాంటి ఉద్యమం నాయకురాలి విగ్రహాన్ని త్వరలోనే భువనగిరి పట్టనంలో ఏర్పాటు చేసుకోవడానికి మన ఎమ్మెల్యేతో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బెల్లి లలిత కుమారుడు సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. అమ్మ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. లలితక్క జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడ్పిటీసీ బీరు మల్లయ్య, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, బట్టు రామచంద్రయ్య, ముక్క జాగృత్, వడిచర్ల కృష్ణ, ఊదూరి సతీష్, మల్లారెడ్డి, ఎస్‌కె.హామీద్, పూస శ్రీను, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## స్టూడెంట్ యూనియన్లను ఏర్పాటు చేయాలి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 26 ప్రభాతవార్త*



విశ్వ విద్యాలయాలలో, కళాశాలల్లో స్టూడెంట్ యూనియన్లు నిర్వ హించుకునేందుకు ఎని ్నకలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు చీకూరి లీల ావతి అన్నారు. ఆదివారం విలే కరుల సమావేశంలో ఆమె మా ట్లాడుతూ పట్టభద్రుల ఓట్లు కోరుతున్న రాజకీయ పార్టీలు గతంలో మాదిరిగా ప్రభుత్వ కళాశాలల్లో, యూనివర్సి టీలలో వి ద్యార్థి సంఘాల ఎన్నికలు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస ్య పరిష్కరించడానికి ప్రభుత్వరంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో బెల్ట్‌షాపులను నిషేధించాలని, అలాగే విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారే విధంగాగంజాయి, డ్రగ్స్ అమ్ముతున్న వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి పూర్తిగా నిషేధించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్

*మేళ్లచెరువు మే 26 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస ్వయంభు శివలింగమును ఆదివారం రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ శరత్ దర్శించుకున్నారు. ఆలయ చరిత్రను శ్రద్ధగా తెలుసుకున్నారు. గోత్రనామాలతో పంచామృత అభిషేకములు, విశేష అర్చనలు జరిపించుకున్నారు.ఆలయ మర్యాదలతో శరత్‌ను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తులు

### -రీజనల్ కోఆర్డినేటర్ రజిని

*రాజాపేట ప్రభాతవార్త:*



సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంట్ మీడియట్ మొదటి సంవత్స రంలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని యాదాద్రి రీజినల్ కోఆర్డినేటర్ ఎన్.రజిని కోరారు. ఆదివారం ఆమె రాజాపేట విలేకరులకు వివరాలు తెలిపారు. యాదాద్రి భువనగిరి, జనగాం, మేడ్చల్ జిల్లాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-2025 విద్యా సంవత్స రానికి సంబంధించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంఈసీ ఒకేషనల్ కోర్సు లలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఈనెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత వెబ్సై ట్ డబ్ల్యుడబ్ల్యు. టిఎస్‌డబ్ల్యూఆర్. ఏసి.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పోలింగ్ నిర్వహణ ఏర్పాట్ల దృశ్య మాలిక

































# పోలింగ్ నిర్వహణ ఏర్పాట్ల దృశ్య మాలిక





















# దీవించు యాదగిరీశా ...!

- భక్తులతో కిక్కిరిసిన యాదగిరిగుట్ట
- భక్తుల సేవల్లో తరించిన దేవస్థాన యంత్రాంగం
- పరిస్థితులను సమీక్షించి,అధికారులను అప్రమత్తం చేసిన ఈవో
- రూ.1,02,68,099లు సమకూరిన ఆదాయం
- భక్తులు సంతృప్తి చెందేలా సేవలు అందించాం

ఈవో ఏ.భాస్కరరావు







**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభు శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన ప్రాంగణం భక్తులకు కిక్కిరిసింది. వేసవి సెలవులు కావడం, అదేవిధంగా వరుసగా సెలవులు రావడంతో యాదాద్రి సన్నిధికి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకై రాష్ట్ర నలుమూలల నుంచి యాదగిరిగుట్టకై పోటెత్తారు. వీరి రాకతో దేవస్థానం ప్రాంగణమంతా లక్ష్మీనారసింహా గోవిందా అనే నామజపంతో మారుమ్రోగింది. స్వామి వారిని దర్శించిన భక్తులు తన్మయత్వంతో పునీతులై దీవించు యాదగిరీశా అంటూ వేడుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి భక్తులకు అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకున్నారు. భక్తులు శ్రీస్వామి వారి అంతరాలయంలో పాల్గొనే బ్రేక్ దర్శనం సుమారు 1 గంట సేపు ఉండగా దానికి 30 నిమిషాలకు కుదించి భక్తులందరూ స్వామి వారిని సేవించేలా ప్రణాళికలు రచించారు. వృద్ధులు వేసవి తాపానికి, ఉబ్బకు ఉక్కిరిబిక్కిరి కాకుండా ప్రత్యేక క్యూలైన్‌లలో వీల్‌చైర్ సహాయంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కల్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు ప్రసాదం కొరకు క్యూలైన్‌లలో తోపులాటలు జరగకుండా బస్టాండ్ సమీపంలో, శివాలయం వద్ద ప్రత్యేక ప్రసాద కౌంటర్‌లను ఏర్పాటు చేసి భక్తులందరికి శ్రీస్వామి వారి ప్రసాదం అందేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా దేవస్థానంలోని షెడ్ల కింద భక్తులు దర్శనం అనంతరం కొద్దిసేపు సేదతీరారు. కొండపై గల దేవస్థాన ప్రాంగణంలో పురవీధులలో, ప్రసాద కౌంటర్ల వద్ద, కొండ కింద కళ్యాణ కట్ట, సత్యనారాయణ స్వామి వ్రత మడపంలో ఎటు చూసినా భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఏ.భాస్కరరావు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ దేవస్థాన యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులందరికి సులువుగా దర్శన భాగ్యం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఫోర్ వీలర్స్‌ను గుట్టపైకి రాకుండా గుట్ట కింద గల ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ సౌలభ్యం కల్పించి అక్కడి నుంచి గుట్టపైకి ఉచిత బస్సు సేవలను నిర్వహించారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

### రూ.1,02,68,099లు సమకూరిన ఆదాయం

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల తమ మొక్కులను చెల్లించుకున్నారు. కాగా ఆదివారం ఒక్కరోజే స్వామి ఆదాయం రూ.1,02,68,099లు సమకూరినట్లు దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఏ.భాస్కరరావు వెల్లడించారు. వివరాలలోకి వెళ్ళగా .. ప్రధాన బుకింగ్ ద్వారా రూ. 21,58,050లు, సుప్రభాతం రూ.22,700, బ్రేక్ దర్శనం రూ.6,81,900లు, వ్రతాల ద్వారా రూ.2,26,400లు, వాహన పూజల ద్వారా రూ.11,300లు, వీఐపీ దర్శనం నిమిత్తం రూ.18, 75,000లు, ప్రచార శాఖ ద్వారా రూ.35,550లు, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.9లక్షలు, పాతగుట్టలో రూ.1,21,720లు, కొం డపైకి వాహన ప్రవేశం రూ.9,00,000లు, యాద ఋషి నిలయంలో రూ.3, 50,860లు, సువర్ణ పుష్పార్చన నిమిత్తం రూ.2,01,940లు, శివా లయం రూ.15,000లు, పుష్కరిణి ద్వారా రూ.2,100లు, ప్రసాద విక్ర యం రూ.33,32,050లు, కళ్యాణ కట్ట ద్వారా రూ.2,12,500, శాశ్వత పూజ లు రూ.30వేలు, ఆలయ పునరుద్ధరణ నిధి రూ.12,000లు, లాకర్స్ రూ. 240లు,అన్నదానం నిమిత్తంరూ.78,789లుసమకూరినట్లు తెలియజేశారు.



### భక్తులు సంతృప్తి చెందేలా సేవలు అందించాం : ఈవో ఏ.భాస్కరరావు

భక్తులు సంతృప్తి చెందేలా సేవలందించామని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వేసవి సెలవులు, వారాంతపు సెలవులను పురస్కరించుకుని భక్తులు దేవస్థానంకు కాలినడకన, స్వంత వాహనాలు, ఆటోలు, బస్సుల ద్వారా శుక్రవారం రోజున సుమారు 60వేలు, శనివారం రోజు సుమారు 75వేలు, ఆదివారం సుమారు 81 వేలమంది భక్తులు స్వామి వారి దర్శనార్థం వచ్చారని తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం రద్దీకి అనుగుణంగా ముందస్తు అంచనాలతో కొండపైకి సరైన పార్కింగ్ స్థలం లేనందున కొండకిందనే ఫోర్ వీలర్ పార్కింగ్ చేయించి మూడు రోజులలో రోజుకు సుమారు 25 నుంచి 30 బస్సుల చొప్పున ఉచిన బస్సులను ఏర్పాటు చేసి కొండపైకి చేర్చడం జరిగిందన్నారు. కొండపైకి క్యూలైన్ నందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్ ఏర్పాటు, మహిళలకు ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు, భక్తులకు అనుగుణంగా ఎయిర్ చిల్లర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శనివరాం సాయంత్రం సమయంలో సఫోకేషన్‌తో క్యూలైన్ నందు బాధపడిన ఇరువురు భక్తులను సమాచారం అందిన వెంటనే స్పందించి క్యూ లైన్ నుంచి బ్యాటరీ వెహికల్ ద్వారా బయటకు తీసుకుని వచ్చి ప్రథమ చికిత్స అందించి, అనంతరం వారిని బ్యాటరీ వెహికల్ ద్వారానే వారిని స్వంత వాహనం వద్దకు పంపడం జరిగిందన్నారు. ఉచిత దర్శనం ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించుకునే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక, బ్రేక్ దర్శనాల టిక్కెట్ల విక్రయం తగ్గించి ఉచిత దర్శనం భక్తులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన దర్శనం పూర్తయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రద్దీ దృష్ట్యా ముందస్తు అంచనాలతో అందరికి సరిపడా ప్రసాదాలను ఎప్పటికప్పుడు తయారు చేయించి విక్రయించడం జరిగిందన్నారు. శుక్రవారం స్వామి వారి ఆదాయం రూ.48.44లక్షలు, శనివారం రూ.62.55లక్షలు, ఆదివారం రూ.1.02 కోట్లు సమకూరిందన్నారు. రాబోయే రోజులలో కూడా భక్తుల రద్దీకు అనుగుణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యవసర చర్యలు తీసుకొని త్వరితగతిన దర్శనాలు, ప్రసాదాలు, ఇతర సౌకర్యాలు సాధ్యమైనంత వరకు కల్పించటకు కృషి చేస్తూ తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.







# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### కేంద్రాలకు తరలిన సిబ్బంది

### అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సర్వం సిద్ధమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో పట్టభద్రుల ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్స్ కేంద్రాన్ని జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత, అదనపు ఎస్.పి నాగేశ్వరరావులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 16 సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన 71 టేబుల్స్ ద్వారా పోలింగ్ బాక్స్‌లు, ఎన్నికల సామాగ్రి ఎన్నికల సిబ్బందికి అందించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా 71 కేంద్రాల్లో నిరంతరం వెబ్ కాస్టింగ్ చేపట్టామని అన్నారు. సూర్యాపేట డివిజన్‌లోని 31 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 17,081, పురుష ఓటర్లు 9,071, కోదాడ డివిజన్‌లోని 22 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 8,120, పురుష ఓటర్లు 4065, హుజూర్ నగర్ డివిజన్‌లోని 18 కేంద్రాల్లో 8,975, పురుష ఓటర్లు 4,185 మొత్తం 51,497 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ముందుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. 29 ప్రాంతాల్లో 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 16 మంది తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించామని అలాగే 340 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించామని తెలిపారు. పోలీసు బందోబస్తు నడుమ రూట్ల వారీగా వాహనాల్లో ఎనినకల సామగ్రితో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగిందని అన్నారు. మూడు డివిజన్లలో 22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్న బోట జెంబో పోలింగ్ బాక్సులు, అలాగే మిగతా చోట పెద్ద పోలింగ్ బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు కలెక్టరేట్ సమవేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పి.ఓ, ఏ.పి.ఓలకు ఎన్నికల విధివిధానాల పై పలు సూచనలు, సలహాలు అందచేసి ఎన్నికలు పారదర్శకంగా జరగాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.సిఈ ఓ అప్పారావు, ఆర్.డి.ఓ వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్, ఎల్.డి.ఎం బాపూజీ, తహశీల్దార్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



